

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మెదక్
బుధవారం | 22 నవంబర్ 2023 | www.navatelangana.com

అక్కన్నపేటను దత్తత తీసుకుంటా

- సతీషన్నదే హ్యాట్రిక్ • రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి హరీశ్‌రావు



నవతెలంగాణ-అక్కన్నపేట

'అక్కన్నపేటను దత్తత తీసుకుంటాను. సతీషన్నదే హ్యాట్రిక్. కాంగ్రెస్ పార్టీది శృతి లేని సంసారం. అందులో సీఎం అభ్యర్థి ఎవరో కూడా తెలియదు. ఆ పార్టీకి ఓటేస్తే రాష్ట్రాన్ని అన్యాయం చేస్తారు' అని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి హరీశ్‌రావు అన్నారు. మంగళవారం అక్కన్నపేట మండల కేంద్రంలో భారీ ఎన్నికల ప్రచారం ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సతీష్‌కుమార్ సౌమ్యుడని, చీమకు కూడా అన్యాయం చేయని గుణవంతుడని అన్నారు. సతీష్‌కుమార్ ను మూడోసారి ఆశీర్వదించి గెలిపించాలని తెలిపారు. అక్కన్నపేట మండలంలో రోడ్లు, తండాలకు గ్రామ పంచాయతీలు మంజూరు చేసిన ఘనత సతీష్ కుమార్‌కే దక్కుతుందన్నారు. ఎలక్షన్స్ అంటే మూడు రోజుల పండుగ కాదని, మీ ఐదేళ్ల భవిష్యత్తు అని తెలిపారు. ఆరు నెలలకు ఒక సీఎం మారే కాంగ్రెస్ చేతిలో తెలంగాణ పెట్టొద్దని సూచించారు. ఒకప్పుడు ప్రసవానికి దవాఖానకు వెళ్తే ఇంటికి తల్లీబిడ్డ తిరిగి వస్తుందా లేదా అనే అనుమానం ఉండేదని, తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రభుత్వాసుపత్రి గుర్తుకు వస్తుందని తెలిపారు. నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేసిన సతీష్ అన్నకు భారీ మెజారిటీ అందించాలని కోరారు. హుస్నాబాద్‌లోని ఆరు మండలాల కంటే, అక్కన్నపేట మండలం ఒక ఓటు ఎక్కువగా వేస్తే అక్కన్నపేట మండలాన్ని దత్తత తీసుకుంటానని హామీ ఇచ్చారు. గౌరవెల్లి ప్రాజెక్టును అడుగడుగునా అడ్డుకుంటూ కాంగ్రెస్ కేసులు వేయిస్తుందని తెలిపారు. కరీంనగర్‌లో గెలవని పొన్నం ప్రభాకర్ హుస్నాబాద్‌లో ఎలా గెలుస్తారని, ఇక్కడి ప్రజలను మోసం చేయడానికి వచ్చారని అన్నారు. కరీంనగర్‌లో చెల్లని నోటు, హుస్నాబాద్‌లో ఎలా చెల్లుతుందని ఎద్దేవా చేశారు. రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమే అని, సతీష్ అన్న మూడోసారి తప్పక గెలుస్తారని అన్నారు. ఎమ్మెల్యే సతీష్‌కుమార్ మాట్లాడుతూ 2014-018లాగా ఈసారి కూడా ఆశీర్వదించాలని,

మిగతా 2లో..



డబ్బు సంచులతో వస్తున్న పార్టీలకు బుద్ధి చెప్పండి

- హామీలు నెరవేర్చని అధికార పార్టీ • పదేళ్ల పాలనలో పేదోళ్లకు ఇండ్లు లేవు
- అనివర్గాలను మోసం చేసిన కేసీఆర్ • ఓట్ల కోసం కోట్లు కుమ్మరిస్తున్న పల్లా
- ప్రజల కోసమే సీపీఎం పోరాటం • జనగామ సీపీఎం ఎమ్మెల్యే అభ్యర్థి మోకు కనకారెడ్డి

నవ తెలంగాణ కొమురవెల్లి, చేర్యాల

డబ్బు సంచులతో గ్రామాలలోకి వస్తున్న పార్టీలకు ఓటుతోనే బుద్ధి చెప్పాలని జనగామ సీపీఎం అభ్యర్థి మోకు కనకారెడ్డి అన్నారు. మంగళవారం కొమురవెల్లి, చేర్యాల మండలాల్లో సీపీఎం సిద్దిపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డితో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. లెనిన్‌నగర్, తాడూరు చిట్యాల, గురుజకుంట, తపాస్‌పల్లి గురువన్నపేట, పోసాన్‌పల్లి, ఐనాపూర్, కిష్టంపేటలో ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా మోకు కనకారెడ్డి మాట్లాడుతూ ముత్తిరెడ్డిని రెండుసార్లు జనగా మలో గెలిపిస్తే అవినీతి, భూకబ్జాలు చేసి ప్రజలను పట్టించుకోలేదని వివరించారు. ఆయన స్థానంలో వస్తు న్న పల్లా కూడా ఓట్ల కోసం కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నాడని, ప్రజలు డబ్బు మాయలో పడకూడదని, సామాజిక స్పృహతో ఓట్లు వేయాలని ఓటర్లను కోరారు. కేసీఆర్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను పదేళ్ల పాలనలో నెరవేర్చకుండా మోసం చేసిందన్నారు. ఈ ఎన్నికల్లో అధికార పార్టీకి ఓటమి తప్పదన్నారు. రూ.వందల కోట్లు పంచి ఓట్లు వేయించుకోవాలని చూస్తున్న బీజేపీ, బీఆర్ఎస్, కాంగ్రె స్ పార్టీలను ఓడించి బుద్ధి చెప్పాలన్నారు. తెలంగాణలో కేసీఆర్ కుటుంబం తప్ప ఎవరు బాగుప డలేదని, ఇంకా గ్రామాలలో ఇండ్లు లేని నిరుపేదలు అనేకం ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సీపీఎం గెలిస్తే తప్ప పేదల బతుకులు బాగుపడవని చెప్పారు. సీపీఎం సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓట్లు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాళ్ల బండి శశిధర్,

మిగతా 2లో..

ఊపందుకున్న ప్రచారాలు

- అగ్ర నేతల సుడిగాలి పర్యటనలు • భారీ జన సమీకరణతో బహిరంగ సభలు
- బీఆర్ఎస్ నుంచి కేసీఆర్, హరీశ్‌రావు, కేటీఆర్ • కాంగ్రెస్ అధ్యక్షులు ఖర్గే, రేవంత్‌రెడ్డి
- బీజేపీ నుంచి ప్రధాని మోడీ, యోగీ, షా • ఇంటింటి ప్రచారంలో కుటుంబ సభ్యులు

పటాన్‌చెరులో సీపీఐ(ఎం) జోష్

వివరాలు 2లో..



ప్రజా గొంతుకై పోరాడే సీపీఐ(ఎం)ను గెలిపించండి

- పటాన్చెరు ఎమ్మెల్యే అభ్యర్థి జె.మల్లికార్జున్ • జిన్నారం, బొల్లారంలో భారీ బైక్ ర్యాలీ





నవతెలంగాణ-జిన్నారం, ఐడీఏబొల్లారం

నిరంతరం ప్రజా సమస్యలపై అలుపెరుగని పోరాటం చేస్తూ ప్రజా గొంతుకై నిలబడిన సీపీఐ(ఎం)ను గెలిపించాలని ఆ పార్టీ పటాన్‌చెరె ఎమ్మెల్యే అభ్యర్థి మల్లికార్జున్ ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలంలోని గడ్డపోతారం, ఖాజీపల్లి, బొల్లారంలో భారీ బైక్ ర్యాలీని చేపట్టి పార్టీ శ్రేణుల్లో నయా జోష్ నింపారు. ఈ సందర్భంగా మల్లికార్జున్ మాట్లాడుతూ పటాన్చెరు నియోజకవర్గం సమస్యలకు నిలయంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్లు, ఇండ్లు, ఇండ్ల స్థలాల సమస్య, వలస కార్మికులు, కాంట్రాక్ట్ కార్మికుల సమస్యల్లో ముందంజలో ఉన్నదని ఎద్దేవా చేశారు. ఈ సమస్యలు పరిష్కారం కావాలంటే సీపీఐ(ఎం)ను గెలిపించాలన్నారు. ఈ నియోజకవర్గంలో ప్రభుత్వ ఇంజనీరింగ్ కాలేజీ లేదని, జూనియర్, డిగ్రీ కాలేజీలు లేవని, పాలిటెక్నిక్ కళాశాల లేదని, ఐటీఐ మరోటి కావాలన్నారు. ప్రతి మండల కేంద్రాలలో 50 పడకల ఆసుపత్రి కావాలన్నారు, విద్యా, వైద్య రంగాల్లో నియోజవర్గం అభివద్ధి చెందాలేదని తీవ్రంగా విమర్శించారు. అలాగే కాలుష్య సమస్య విపరీతంగా ఉందన్నారు, పాశమైలారం, ఇస్నాపూర్, చిట్కుల్ ,పటాన్చెరు, సుల్తాన్పూర్, బొల్లారం, కాజీపల్లి గడ్డపోతారం, అనేక ప్రాంతాలలో కాలుష్య సమస్య ఉధృతంగా ఉన్నదన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు ఈ సమస్యలు పట్టించుకోలేదన్నారు. ఇవన్నీ పరిష్కారం కావాలంటే.. సీపీఐ(ఎం)ను గెలిపించాలని కోరారు. అనంతరం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కే రాజయ్య, ప్రగతి నగర్ కార్పొరేటర్ వెంకట్ రాములు, భాస్కర్‌లు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు మల్లేష్, నర్సింలు, సాయిలు పాల్గొన్నారు.

డబ్బు సంచులతో వస్తున్న పార్టీలకు బుద్ధి చెప్పండి

(మొదటి పేజీ తరువాయి)

సర్పంచులు చెరుకు రమణారెడ్డి, సనాది సబిత, తాడూరి రవీందర్, మండల కార్యదర్శి శెట్టిపల్లి సత్తిరెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు బద్దిపడగ కిష్టారెడ్డి, కొంగరి వెంకట్ మావో, చొప్పరి రవి, ఆలేటి యాదగిరి, సనాధి భాస్కర్, అత్తిని శారద,నాయకులు తేలు ఇస్తారీ, బక్కెల్లి బాలకిషన్, తాటికొండ రవి తదితరులు పాల్గొన్నారు.

అక్కన్నపేటను దత్తత తీసుకుంటా

(మొదటి పేజీ తరువాయి)

నియోజకవర్గాన్ని వేలకోట్లతో అభివృద్ధి చేశానని, ముందు ముందు నియోజకవర్గం అభివృద్ధిపై స్పష్టమైన ప్రణాళికతో ముందుకు వెళ్తానని అన్నారు. ఈ నెల 30న శాసనసభ ఎన్నికల్లో ప్రజలందరూ బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేసి ఎమ్మెల్యేగా గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఎలక్షన్ల సమయంలో టూరిస్టుల్లాగా వచ్చే ప్రతిపక్ష నాయకులను నమ్మకూడదని, వారి మాయలో పడి ఓట్లను వేస్ట్ చేసుకోవద్దని తెలిపారు. కర్ణాటకలో ఐదు గ్యారంటీల పేరిట అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్, కొద్ది నెలల్లోనే బోల్తా పడిందని, ఇక్కడ కూడా అదే పరిస్థితి ఎదురవుతుందని, కాంగ్రెస్ మాయ మాటలు నమ్మొద్దని హితువు పలికారు. కాంగ్రెస్ వస్తే 24 గంటల కరెంటు పోతుందని, రైతన్నలకు అన్యాయం జరుగుతుందని తెలిపారు. తప్పక మూడోసారి ఓట్లు వేసి గెలిపించాలని, హుస్నాబాద్ నియోజకవర్గం అభివృద్ధిలో మరింత ముందుకు వెళ్లేలా చేస్తానని హామీ

కేపీఆర్ గెలుపు కోసం కౌన్సిలర్ ప్రత్యేక పూజలు



నవ తెలంగాణ -దుబ్బాక

బీఆర్ఎస్ దుబ్బాక ఎమ్మెల్యే అభ్యర్థి, మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి ఆరోగ్యం త్వరగా కుదుటపడాలని, ఆయన గెలుపు కోసం 15వ వార్డు కౌన్సిలర్ పల్లె మీన రామస్వామిగౌడ్ ఆధ్వర్యంలో మంగళవారం మండలంలోని పెద్దగుండవెల్లిలో రేణుక ఎల్లమ్మకు 101 కొబ్బరికాయలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. 38 బూత్ అధ్యక్షుడు మంతూరి చంద్రశేఖర్,బడుగు బిక్షపతి, పుల్లూరు రాజు, మహిళా అధ్యక్షురాలు వీరబత్తిని సునీత, బడుగు రాధ,పుల్లూరి నాగలక్ష్మి, ఎంగారి లత, ఎంగారి రక్షిత, గజం స్వప్న, కాల్వ పుష్ప పాల్గొన్నారు.

మర్కుక్, దామరకుంటలో ఫ్లాగ్ మార్చ్



నవతెలంగాణ-మర్కుక్

అసెంబ్లీ ఎన్నికల నిర్వహణలో భాగంగా ప్రజలకు అవగాహన కల్పిస్తూ మర్కుక్ పోలీసులు, కేంద్ర బలగాలు మర్కుక్, దామరకుంట గ్రామాలలో మంగళవారం ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించారు. ఈ నెల 30న జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా ప్రజలు అధైర్య పడకుండా ఓటు హక్కు వినియోగించుకోవాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కేంద్ర బలగాలతో సన్నద్ధంగా ఉన్నామని మర్కుక్ ఎస్ఐ శంకర్ తెలిపారు. పోలీసులు 40 మంది కేంద్ర బలగాల కమాండర్లు, హెడ్ కానిస్టేబుల్ బాలరాజు, తదితరులున్నారు.

బీఆర్ఎస్‌లో మాజీ సర్పంచ్ చేరిక



నవతెలంగాణ-మద్దూరు

దూల్మిట్ట మండలం తోర్నాల మాజీ సర్పంచ్ పంగ పరశురాములు బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో సోమవారం రాత్రి చేరారు. కార్యక్రమంలో ఎంపీపీ బద్దిపడగ కృష్ణారెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ నాగిల్ల తిరుపతిరెడ్డి, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు ఆకుల యాదగిరి, తోర్నాల సర్పంచ్ తాళ్లపల్లి రాజమ్మ, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు తాళ్లపల్లి బిక్షపతి గౌడ్, వార్డు సభ్యులు చొప్పరి యాదగిరి, గ్రామ శాఖ అధ్యక్షుడు గోనేపల్లి మల్లేశం, తదితరులు పాల్గొన్నారు

సీఎం కేసీఆర్ గెలుపు ఖాయం



నవ తెలంగాణ- గజ్వేల్

ముఖ్యమంత్రి కేసీఆర్‌ను లక్ష మెజార్టీతో గెలిపిస్తామని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని రెండో వార్డులో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ దుంబాల అరుణ భూపాల్ రెడ్డి, కౌన్సిలర్ బాలమణి శ్రీనివాస్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ ప్రవంతి శ్రీనివాస్ అన్నారు. మంగళవారం మున్సిపల్ పరిధిలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో బీజేపీ, కాంగ్రెస్ చోటు లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ మాటలు మాత్రమే చెప్తుందని, కేసీఆర్ హామీలు ఇవ్వని పథకాలు కూడా ప్రవేశపెట్టి అమలు చేశారన్నారు.

ఊపందుకున్న ప్రచారాలు

నవతెలంగాన-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

ఎన్నికల బరిలో ఉన్న ప్రధాన పార్టీల అభ్యర్థుల ప్రచారాలు ఊపందుకున్నాయి. ఇంటింటి ప్రచారంలో దూసుకుపోతున్నారు. అభ్యర్థులే కాదు కుటుంబ సభ్యులూ తిరుగుతున్నారు. భారీ జన సమీకరణతో బహిరంగ సభలు నిర్వహిస్తూ బలప్రదర్శన చేస్తున్నారు. బీఆర్ఎస్ అభ్యర్థుల గెలుపు కోసం సీఎం కేసీఆర్, మంత్రులు హరీశ్‌రావు, కేటీఆర్ సుడిగాలి పర్యటనలు చేస్తూ ప్రచారాన్ని హెరెత్తిస్తున్నారు. కాంగ్రెస్ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి, జాతీయ అధ్యక్షులు మల్లిఖార్జున్ ఖర్గే బహిరంగ సభల్లో పాల్గొని ఆ పార్టీకి ఊపుతెచ్చారు. బీజేపీ అభ్యర్థుల ప్రచారానికి ప్రధాని మోడీ, నడ్డా, యోగి రానున్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ అభ్యర్థులు నువ్వా నేనా అన్నట్లుగా పోటీ పడుతుండగా సిద్దిపేటలో మాత్రం వార్ వన్‌సైడ్ అన్నట్లుగా బీఆర్ఎస్ దూసుకుపోతుంది. గజ్వేల్, దుబ్బాకలో బీఆర్ఎస్, కాంగ్రెస్‌తో పాటు బీజేపీ గట్టి పోటీ ఇస్తుండడంతో త్రిముఖ పోటీ నెలకొంది. ప్రచారంలో పై చేయి సాధించేందుకు వినూత్న పద్దతుల్ని అనుసరిస్తున్నారు. ప్రజల్ని ఆకర్శించడంతో పాటు ఊపు తెచ్చేందుకు రోడ్‌షోలు, బహిరంగ సభలు, ర్యాలీలు, మాస్ ఊరేగింపులు నిర్వహిస్తున్నారు. ఆయా పార్టీల అభ్యర్థుల గెలుపు కోసం అగ్రనేతలు సైతం నియోజకవర్గాల్లో పర్యటిస్తున్నారు. పార్టీ ఎన్నికల మ్యానిపెస్టోను వివరిస్తూ ఇతర పార్టీలపై తీవ్రమైన విమర్శలు చేస్తున్నారు. రాజకీయ అంశాలతో పాటు స్థానిక సమస్యల్ని ఏకరువు పెడుతున్నారు.

దండుగా గులాబీ దళపతులు

సీఎం కేసీఆర్ 11 నియోజకవర్గాల్లో ఇప్పటికే హుస్నాబాద్, సిద్దిపేట, మెదక్, నర్సాపూర్, నారాయణ ఖేడ్, చేర్యాలలో జరిగిన ఎన్నికల ప్రచార సభలో పాల్గొన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని ఏకరువు పెడుతూనే కాంగ్రెస్, బీజేపీ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లేలా ప్రసంగిస్తున్నారు. నియోజకవర్గంలో చేయాల్సిన అభివృద్ధి, పరిష్కరించాల్సిన సమస్యల గురించి ప్రజలకు హామీ ఇస్తున్నారు.. ఈ వారంలో సంగారెడ్డి, అందోల్, పటాన్‌చెరు, జహీరాబాద్, దుబ్బాకలో నిర్వహించే బహిరంగ సభలకు హాజరు కానున్నారు. మంత్రి హరీశ్‌రావు సుడిగాలి పర్యటనలు చేస్తున్నారు. గజ్వేల్, సిద్దిపేట, దుబ్బాక ఏరాయాల్లో రోడ్‌షోలు నిర్వహించారు. కేటీఆర్ సైతం దుబ్బాక, బహీరాబాద్‌లో పర్యటించారు. ప్రతి నియోజకవర్గానికి ఒక సమన్వయకర్త, గైడర్‌ను నియమించి అభ్యర్థుల గెలుపుకు వ్యూహాలు రచిస్తూ ముందుకెళ్తున్నారు. గత ఎన్నికల్లో గెలిచిన స్థానాలతో పాటు సంగారెడ్డిలోనూ గెలిచేందుకు బీఆర్ఎస్ పట్టుదలతో ముందుకెళ్తుంది.

రేవంత్‌రెడ్డి సభలతో జోష్

11 నియోజకవర్గాల్లోనూ గట్టి పోటీ ఇవ్వడమే కాదు గెలిచి తీరాలన్న కసి కాంగ్రెస్‌లో కనిపిస్తుంది. అభ్యర్థుల ఎంపికలో జాగ్రతలు తీసుకోవడం, రెబల్స్ లేకుండా కాంప్రమైజ్ చేయడంతో కాంగ్రెస్‌లో ఐక్యత కనిపిస్తుంది. ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రేవంత్‌రెడ్డి బహిరంగ సభల్లో పాల్గొని జోష్ పెంచుతున్నారు. నర్సాపూర్ నియోజకవర్గంలో జరిగిన బహిరంగ సభలో పాల్గొన్న ఆయన కేసీఆర్ టార్గెట్‌గా విమర్శలు చేశారు. యూత్‌లో జోష్ పెంచేందుకు నినాదాలు చేస్తూ ప్రసంగాలు చేస్తూ ఊపుతెచ్చారు. కాంగ్రెస్‌లో బలమైన నాయకులు పార్టీ మారినా నర్సాపూర్ అభ్యర్థి ఆవుల రాజిరెడ్డి నిర్వహించిన సభకు భారీ స్పందన వచ్చిందని రేవంత్‌రెడ్డి ప్రకటించి ఉత్సహాపరిచారు. నారాయణఖేడ్‌లో సంజీవరెడ్డి గెలుపు కోసం నిర్వహించే సభకు హాజరుకానున్నారు. సంగారెడ్డిలో జగ్గారెడ్డి గెలుపు కోసం ఆ పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లిఖార్జున్ ఖర్గే సభలో పాల్గొన్నారు. మెదక్‌లో నిర్వహించిన రోహిత్ ఎన్నికల సభలోనూ ఖర్గే పాల్గొన్నారు.రేవంత్‌రెడ్డి మరికొన్ని సభల్లో పాల్గొననున్నారు.

బీజేపీ ప్రచారానికి మోడీ, యోగీలు

బీజేపీ అభ్యర్థుల ఎన్నికల ప్రచారానికి ఏకంగా ప్రధాన మంత్రి నరేంద్రమోడీతో పాటు హెూంమంత్రి అమిత్‌షా, జాతీయ అధ్యక్షులు నడ్డా, యూపీ సీఎం యోగి ఆధిత్యనాథ్ రానున్నారు. గజ్వేల్‌లో పోటీ చేస్తున్న ఈటెల రాజేందర్ ప్రచారం కోసం తూప్రాన్‌లో నిర్వహించే సభకు మోడీ హాజరుకానున్నారు. నర్సాపూర్ సభకు యోగీ, ఇతర సభల్లో అమిత్‌షా, నడ్డా పాల్గొననున్నారు. దుబ్బాక, గజ్వేల్‌లో బీజేపీ ఎమ్మెల్యే రఘునందన్‌రావు, ఈటెల రాజేందర్ పోటీ చేస్తున్నారు. వారి గెలుపు కోసం జాతీయ నేతలు రంగంలోకి దిగారు.

ప్రచారంలో కుటుంబ సభ్యులు

బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ, సీపీఐఎం, బీఎస్పీతో పాటు ఇతర అభ్యర్థుల ఎన్నికల ప్రచారంలో తమ కుటుంబ సభ్యులు సైతం దర్శనమిస్తున్నారు. దుబ్బాకలో అభ్యర్థి కొత్తప్రభాకర్‌రెడ్డి కత్తిపోటుకు గురై ఆసుపత్రిలోనూ ఉంటున్నారు. ఆయన తరపున కొడుకు ప్రచారం చేస్తున్నారు. బీఆర్ఎస్ అభ్యర్థులు చింత ప్రభాకర్ కూతురు కొడుకు, భూపాల్‌రెడ్డి కూతురు, కొడుకు, చంటిక్రాంతి కిరణ్ అన్నదమ్ములు, సతీమణీ, సునీతాలక్ష్మారెడ్డి కొడుకులు ఇలా అభ్యర్థుల కుటుంబ సభ్యులు ఇంటింటి ప్రచారం చేస్తున్నారు. కాంగ్రెస్‌లోనూ జగ్గారెడ్డి కూతురు, కాట శ్రీనివాస్ సతీమణి, రాజనర్సింహ్మ కూతురు, సంజీవరెడ్డి అన్నదమ్ములు, చెరుకు శ్రీనివాసరెడ్డి తల్లి ఇలా అభ్యర్థులతో పాటు కుటుంబ సభ్యులు ఓటర్లను కలుస్తున్నారు.

పటాన్‌చెరులో సీపీఐఎం జోష్

పటాన్‌చెరులో పోటీ చేస్తున్న సీపీఐఎం ఎన్నికల ప్రచారంలో జోష్ కనిపిస్తుంది. ఇప్పటికే ఆ పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు, జాతీయ నాయకులు సాయిబాబు, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చుక్క రాములు ఎన్నికల సభల్లో పాల్గొని ప్రచారం చేశారు. అన్ని మండలాలు, కాలనీల్లో ప్రచార బృందాలుగా ఏర్పడి ఇంటింటికీ ప్రచారం చేస్తున్నారు. కార్మిక, ఉద్యోగ వర్గాల నుంచి మంచి స్పందన లభిస్తుండడంతో ఆ పార్టీ గట్టి పోటీ ఇస్తుందనే దీమాను వ్యక్తం చేస్తున్నారు. కార్మికుడిగా నాయకుడిగా ఉన్న జె.మల్లిఖార్జున్ అభ్యర్థిగా ఉన్నందున ఆ వర్గం నుంచి భారీ స్పందన లభిస్తుందని చెబుతున్నారు.

అక్కన్నపేటను దత్తత తీసుకుంటా

(మొదటి పేజీ తరువాయి)

ఇచ్చారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ ఎన్నికల ఇన్చార్జి మాజీ మంత్రి పెద్దిరెడ్డి, బీఆర్ఎస్ వీ సీనియర్ నాయకులు పెరియాల రవీందర్రావు, నేషనల్ లేబర్ కో-ఆపరేటివ్ డైరెక్టర్ దండుగుల రాజ్యలక్ష్మి, ఎంపీపీ లక్ష్మీ బిలు నాయక్, జడ్పిటిసి భూక్యమంగా శ్రీనివాస్, మండల అధ్యక్షులు సాంబరాజు, ఎస్సీ సెల్ అధ్యక్షుడు యాస శ్రీనివాస్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లు అశోక్ బాబు, సాయన్న, తదితర గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌ను నమ్మితే కైలాసం ఆటలో పాము మింగినట్టే

నవతెలంగాణ-కోహెడ

కాంగ్రెస్ పార్టీని నమ్మితే కైలాసం ఆటలో పామును మింగినట్టేనని ఆర్థిక, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో హుస్నాబాద్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి వోడితెల సతీష్ కుమార్‌తో కలిసి ఎన్నికల ప్రచారంలో భాగంగా రోడ్‌షో నిర్వహించారు. అంబేద్కర్ చౌరస్తా వద్ద మంత్రి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ పాలనలో అనేక సంక్షేమ పథకాలు ఆదర్శంగా నిలిచాయన్నారు. కాంగ్రెస్లో ముఖ్యమంత్రి అభ్యర్థి లేడని, ఆరు నెలలకోసారి ముఖ్యమంత్రి మారుతాడాని ఎద్దేవా చేశారు. శృతి లేని కాంగ్రెస్‌ను నమ్మితే మనం ఆగమవుతామన్నారు. కల్యాణలక్ష్మి, షాదీముబారక్, రైతుబంధు అలాంటి సంక్షేమ పథకాలతో రాష్ట్రాన్ని అగ్రహారంగా నిలిపారన్నారు. రాష్ట్రంలో ఇప్పటివరకు రూ.72 కోట్ల రుణమాఫీ చేశామని, మిగతావీ పూర్తి చేస్తామని అన్నారు. రేషన్‌షాప్‌లో సోనామసూరి బియ్యం అందించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. ఎన్నికలంటే 5 ఏళ్ల భవిష్యత్తు అని, దీనిని పూర్తిగా ఆలోచన చేసి సరైన నాయకున్ని ఎన్నుకోవాల్సిన బాధ్యత ప్రజలందరిపై ఉందని అన్నారు. చొప్పదండి



బీఎస్పీ ఇంచార్జి మంద రవీందర్, ఎఐ ఏస్బి రాష్ట్ర కార్యదర్శి గవ్వ వంశీధర్‌రెడ్డిలతో పాటు 50 మందికిపైగా మంత్రి సమీక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో సర్పంచ్ పేర్యాల నవ్య దేవేందర్ రావు, టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కర్ర శ్రీహరి, ఎంపీపీ కొక్కుల కీర్తి సురేష్, ఫ్యాక్స్ చైర్మన్ పెర్యాల దేవేందర్ రావు, పార్టీ మండల అధ్యక్షుడు ఆవుల మహేందర్, రైతుబంధు మండల కోఆర్డినేటర్ పేర్యాల రాజేశ్వరరావు, సీనియర్ నాయకులు పెర్యాల రవీందర్రావు పాల్గొన్నారు.

ఈవీఎంలతో టీఆర్ఎస్ ప్రచారం



నవతెలంగాణ-మద్దూరు

మద్దూరు మండలంలోని రేబర్తి, వల్లంపట్ల గ్రామాలలో బీఆర్ ఎస్ మండల అధ్యక్షుడు మేక సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో డమ్మీ ఈవీఎంలతో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పల్లా రాజేశ్వర్‌రెడ్డి గెలుపు కోసం గ్రామాలలో డమ్మీ ఈవీఎంలతో ఓటర్లకు అవగాహన కల్పించినట్లు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ నాంపల్లి సవిత చంద్రశేఖర్, ఎంపీటీసీ సత్య కళ ఆనందం, మండల నాయకులు పుట్ట వెంకట రమణారెడ్డి, నల్ల బాల్ రెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్ అంజయ్య, మాజీ సర్పంచ్ అందే భూపతి, కొమురవెల్లి దేవస్థానం మాజీ డైరెక్టర్ చెట్కూరి తిరుపతి, మాజీ ఉప సర్పంచ్ గవ్వల గణేష్, తదితరులు పాల్గొన్నారు

అభివృద్ధి చూసి ఓటు వేయండి



నవతెలంగాణ - చిన్నకోడూరు

సిద్దిపేటలో జరిగిన అభివృద్ధిని చూసి హరీశ్‌రావును భారీ మెజారిటీతో గెలిపించాలని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాధాకృష్ణ శర్మ, ఎంపీపీ మాణిక్యరెడ్డి అన్నారు. చిన్నకోడూరు మండలం ఇబ్రహీంనగర్ గ్రామంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి హరీశ్‌రావు పక్షాన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. డిసిసిబి డైరెక్టర్ రామచంద్రం, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కుంటయ్య, సొసైటీ చ్కెర్మన్లు సదానందం, కనకరాజు, సర్పంచులు నెమలి సుభాష్, చంద్రకళరవి, ఎంపిటిసి దుర్గారెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ పాలనకు చరమగీతం పాడాలి

నవ తెలంగాణ- రాయపోల్

కేసీఆర్ పాలనకు చరమగీతం పాడి తెలంగాణ రాష్ట్రానికి విముక్తి కలిగించాలని ఓయూ జేఏసీ చైర్మన్, కళాకారుడు దరువు అంజన్న అన్నారు. మంగళవారం



గాంధీభవన్‌లో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మాణిక్ రావు ఠాక్రే ఆధ్వర్యంలో దరువు అంజన్న కాంగ్రెస్ పార్టీలో చేరారు. రాబోయే ఎన్నికలలో తెలంగాణ రాష్ట్రంలో ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీ చేయి గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం



నవతెలంగాణ- సిద్దిపేట

ఆపదలో ఉన్న వారిని ఆదుకునే నాయకుడు మంత్రి హరీశ్‌రావును ఈ ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించడానికి ప్రతి ఒక్కరు కారు గుర్తుకే ఓటు వేయాలని 18వ వార్డు బీఆర్ఎస్ నాయకులు అడ్డగట్ల శేఖర్, అంజిలు అన్నారు. మంగళవారం 18వ వార్డులో మహిళలతో కలిసి ఇంటింటికి తిరిగి బొట్టు పెట్టుకుంటూ ప్రచారం నిర్వహించారు. సిద్దిపేట నియోజకవర్గం ఆదర్శంగా నిలిపిన హరీశ్‌రావును గెలిపించుకోవాలని కోరారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మెదక్
బుధవారం | 22-11-2023 | www.navatelangana.com

ఓటు హక్కును సద్వినియోగపర్చుకోవాలి

ప్రలోభాలకు గురిచేస్తే సమాచారం ఇవ్వాలి
జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ రాజర్షిషా

నవతెలంగాణ-మెదక్

యువత ఓటు హక్కును వినియోగించుకొని వంద శాతం పోలింగ్ లక్ష్యంగా కృషి చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ రాజర్షి షా పేర్కొన్నారు. మంగళవారం వాక్ ఫర్ ఓటు అనే స్లోగన్‌తో మెదక్ పట్టణంలోని రాందాస్ చౌరస్తా నుంచి ప్రభుత్వ జూనియర్ కళాశాల వరకు ర్యాలీ నిర్వహించారు. సుమారు 2000 మంది యువ ఓటర్లు, భవిష్యత్తు ఓటర్లు, జిల్లా కేంద్రంలోని వివిధ కళాశాల నుండి ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ.. జిల్లాలోని రెండు నియోజకవర్గాలలో (మెదక్, నర్సాపూర్) నవంబర్ 30న జరిగే ఎన్నికలలో 100 శాతం పోలింగ్ లక్ష్యంతో జిల్లా వ్యాప్తంగా స్వీప్ అధ్వర్యంలో అనేక రకాల కార్యక్రమాలను చేపడు తున్నట్లు తెలిపారు. నవంబర్ 30న పోలింగ్ కేంద్రంలో ముందుగా పండగ వాతావరణంలో యువత ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు. ఎవరైనా ప్రలోభాల కు గురిచేస్తే సి విజిల్ యాప్, 1950 ద్వారా సమాచారం ఇవ్వాలన్నారు. 18 సంవత్సరాలు నిండి ఓటరుగా నమోదు చేసుకున్న యువతరం ఖచ్చితంగా ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. తప్పని సరిగా కుటుంబ సభ్యులు అందరు ఓటింగ్‌లో పాల్గొనే విధంగా చూడాలన్నారు. అనంతరం యువ ఓటర్లతో



ప్రతిజ్ఞ చేయించారు. అదనపు ఎస్పీ మహేందర్, డీఎస్పీ ఫణీంద్ర, డీఈవో రాధాకృష్ణ, డిఐ ఈఓ సత్యనారాయణ, మెదక్ ఆర్‌ఓ రాజేశ్వర్, స్వీప్ నోడల్ అధికారి, డిడబ్ల్యువో బ్రహ్మాజీ, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి, డివైఎస్ఓ నాగరాజు, వివిధ కళాశాలల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, కళాజాత బృందాలు పాల్గొన్నారు.

ఆసరాతో ఆదుకుంటున్న సీఎం కేసీఆర్

నవతెలంగాణ/తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)

కేసీఆర్ సీఎంగా ఉంటేనే రాష్ట్రం క్షేమంగా ఉంటుందని తిరిగి మూడో సారి బారీ మెజారిటీతో గెలిపించాలని ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, రాష్ట్ర పార్టీ కార్యదర్శి పన్యాల భూపతిరెడ్డి, రాష్ట్ర మాజీ ఫుడ్స్ చైర్మన్ గంగుమల్ల ఎలక్షన్‌రెడ్డిలు పేర్కొన్నారు. మంగళవారం మనోహరాబాద్ మండలంలోని ముప్పిరెడ్డి, కూచారం, జీడిపల్లి, రామాయిపల్లి, వెంకటాపూర్ అగ్రహారం, దండుపల్లి, పాలాట, లింగారెడ్డిపేట గ్రామాలలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పురం మహేశ్వర్ ముదిరాజ్‌ల ఆధ్వర్యంలో బారీ రోడ్‌షోను నిర్వహించారు. గ్రామాలలో బీఆర్ఎస్ పార్టీ నాయకులను ప్రజలు మహిళలు ఘనస్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ఎన్నికలు వచ్చినాయంటే అన్ని పార్టీలు ప్రజలను మభ్యపెట్టడానికి వస్తాయని వారి మాటలు నమ్మకూడదన్నారు. గత పదేళ్ళలో రాష్ట్రంలో జరిగిని అభివృద్ధిని చూసి ఓటేయాలని, యాభై ఏండ్లు పాలించిన కాంగ్రెస్ పార్టీ ఏం చేసిందని అభివృద్ధిలో వెనకపడేసిందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పురం రవిముదిరాజ్, సీనియర్ నాయకులు విజయ భాస్కర్‌రెడ్డి, రాష్ట్ర సర్పంచ్‌ల ఫోరం వర్కింగ్ ప్రెసిడెంట్ చిట్కుల్ మహిపాల్‌రెడ్డి, వైస్ ఎంపీపీ విఠల్‌రెడ్డి, రైతు బందు మండల కోఆర్డినేటర్ యంజాల సుధాకర్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, సర్పంచ్‌లు రేఖ, పంజా లక్ష్మి, నరాల ప్రభావతి పెంటయ్య, రేణుకా అంజనేయులు, పల్లపు



స్వరూప, మల్లేష్, శివ్వగోని సుగుణమ్మ, నాయకులు శివ్వగోని పెంటాగౌడ్, కూచారంలో గ్రామ కమిటీ అధ్యక్షులు నరేష్‌ముదిరాజ్, నాయిని లక్ష్మినర్సింలుగౌడ్, పంజా భిక్షపతి, మహెందర్‌గౌడ్, యువత నాయకులు వర్గంటి రాహుల్‌రెడ్డి, కాళ్ళాకల్ ఉపసర్పంచ్ తుమ్మల రాజుయాదవ్, పొట్టొల్ల వెంకట్‌గౌడ్, పల్లపు రమేష్, రంగాయిపల్లి వెంకటేస్, జావీద్ పాషాలతో పాటు అధిక సంఖ్యలో నాయకులు మహిళలు, ప్రజలు పాల్గొన్నారు.

కుమ్మరుల సంపూర్ణ మద్దతు బీఆర్ఎస్‌కే

నియోజకవర్గ అధ్యక్షులు శంకరయ్య

నవతెలంగాణ-కౌడిపల్లి

నర్సాపూర్ నియోజకవర్గంలో ఉన్న కుమ్మరుల బీఆర్ఎస్‌కు సంపూర్ణ మద్దతు తెలుపుతూ, కుమ్మరుల ఓట్లు బీఆర్ఎస్ పార్టీకేనని నర్సాపూర్ నియోజకవర్గ కుమ్మరుల సంఘం అధ్యక్షులు శంకరయ్య పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని శ్రీ తుంకి నల్ల పోచమ్మ ఆలయం వద్ద నియోజకవర్గస్థాయి కుమ్మర కులస్తుల సమావేశం నిర్వహించారు. గత నెల రోజులుగా అందరం సమిష్టిగా సమావేశాలు నిర్వహించుకుంటూ ఏ పార్టీకి మద్దతు ఇద్దామంటూ అందరి అభిప్రాయాలు తీసుకున్నామని ఆయన తెలిపారు. ఎక్కువ శాతం బీఆర్ఎస్‌కే వేయాలనే అభిప్రాయాన్ని తెలిపారన్నారు. ముఖ్య అతిథిగా హాజరైన నర్సాపూర్ బీఆర్ఎస్ అభ్యర్థి సునీత లక్ష్మారెడ్డిని శాలువాతో వివిధ మండలాలకు చెందిన కుమ్మరుల సంఘం అధ్యక్షులు సన్మానించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ స్థాయి అధ్యక్షులు శంకరయ్య, నర్సాపూర్ కార్పొరేటర్ నగేష్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కుల వృత్తులకు ఎంతో ప్రాధాన్యతనిస్తుందన్నారు. స్థలంతో పాటు భవనం నిర్మించాలని వారు కోరారు. ప్రస్తుత కంప్యూటర్ యుగంలో చేసుకునేందుకు అత్యాధునిక యంత్రాల ద్వారా కుమ్మరి కులస్తులకు శిక్షణ ఇవ్వాలని కోరారు. రానున్న రోజులలో రాజకీయ నామినేటెడ్ పదవులలో కుమ్మరి కులస్తులను నియమించాలని ఆమెను కోరారు.



నర్సాపూర్ నియోజకవర్గంలో 15 వేల ఓట్లకు పైగా ఉంటాయన్నారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ అభ్యర్థి సున్నిత లక్ష్మారెడ్డి మాట్లాడుతూ మూకుమ్మడిగా కుమ్మరి కులస్తులు మద్దతు ఇవ్వడం సంతోషంగా ఉందన్నారు. ఉత్సాహం ఉన్నవారికి రాజకీయంలో నామినేటెడ్ పదవులు ఇస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రచార కార్యదర్శి కుమ్మరి గంగయ్య, అంతారం నర్సింలు, యాదగిరి, ఎంపిటిసి సంధ్యా, తుంకి ఆలయ కమిటీ చైర్మన్ గోపాల్ రెడ్డి, నాయకులు అమర్ సింగ్, కొండల్ రెడ్డి, బాన్సువాడ గోవర్ధన్ రెడ్డి, పాల్గొన్నారు.

మండలంలో కాంగ్రెస్ ఎన్నికల ప్రచారం

మెదక్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి
మైనంపల్లి రోహిత్ రావు

నవతెలంగాణ-హవేలీ ఘనపూర్

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రైతులకు ఒకేసారి రెండు లక్షల రుణమాఫీ చేస్తామని మెదక్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మైనంపల్లి రోహిత్ రావు అన్నారు మంగళవారం మండల పరిధిలోని కొత్తపల్లి రాజీపేట్ కబ్రాయి పల్లి వాడి గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మెదక్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి మైనంపల్లి రోహిత్ రావు మాట్లాడుతూ మహిళా ఓటర్లను మైనంపల్లి రోహిత్‌ను సాదుకుంటారా సంపుకుంటారా అనే నినాదంతో సభలను హెూరెత్తించారు. గ్రామాలలో రోడ్లు వేయలేరని ఇంత దౌర్భాగ్యం స్థితిలో మండలాన్ని అభివృద్ధిని పదేళ్లు వెనకకు నెట్టడం న్యాయమా అని ప్రశ్నించారు. మైనంపల్లి రోహిత్ రాజకీయాలకు కొత్త కాదని మైనంపల్లి హనుమంతరావు రెండుసార్లు గెలిచి అభివృద్ధి ప్రజల ముందుంచారన్నారు. ఈసారి మోసపోతే దేవుడు కూడా కాపాడలేడని జాగ్రత్తగా ఆలోచించి ఓటు వేసి కాంగ్రెస్‌ను అధికారంలోకి తేవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. మెదక్ జిల్లా కేంద్రంలోని పలు కార్యాలయాలను సిద్దిపేటకు తరలిస్తుంటే మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి మౌనంగా ఉండటం శోచనీయమన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీనివాస్, మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు ఒంటరి



రాజేందర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మహేందర్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, కిషన్ గౌడ్, చిట్యాల శ్రీనివాస్, జక్కన్నపేట సాయిలు, వెంకట్ గౌడ్ భుజంగరావు, మాణిక్యం, పరశురామ్ గౌడ్,, రవీందర్ గౌడ్ మాజీ ఎంపీటీసీ లు రాములు దుంబాల,శంకర్, ప్రతాప్ రెడ్డి లక్ష్మారెడ్డి, మల్లారెడ్డి, కిషన్ రెడ్డి, రాజు, కాంగ్రెస్ కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

సునితారెడ్డికి మద్దతుగా బీఆర్ఎస్ ప్రచారం

నవతెలంగాణ-కౌడిపల్లి

నర్సాపూర్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి సునితా లక్ష్మా రెడ్డికి మద్దతుగా మంగళ వారం ఆ పార్టీ నాయకు లు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మండల పార్టీ అధ్యక్షుడు సార రామ గౌడ్, ఎంపీపీ రాజు నాయక్, ఉపాధ్యక్షుడు నవీన్ కుమార్ గుప్తా, మండల ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్, సర్పంచ్ ఎల్లం, మండల ముఖ్య నాయకులు మండల పరిధిలోని వెంకట్రావుపేట్, రైలాపూర్, దేవులపల్లి గ్రామాలలో ప్రచారం చేశారు. గత పది సంవత్సరాలలో బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులు ఈ ఎన్నికల్లో ప్రవేశపెట్టిన మేనిఫెస్టోను ప్రజలకు వివరిస్తూ గడపగడపకు ప్రచారం నిర్వహించారు. మండలంలో ఎమ్మెల్యే మదన్ రెడ్డి, అభ్యర్థి సునీత రెడ్డి ఆధ్వర్యంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేశారన్నారు. మరో మారు సునీత లక్ష్మారెడ్డి భారీ మెజారిటీతో గెలిపించి అభివృద్ధి పథంలో భాగస్వాములు కావాలని సూచించారు. ఎవరు ఎన్ని మాయ మాటలు చెప్పినా ప్రలోభాలకు గురి కాకుండా అన్ని వర్గాల సంక్షేమానికి ప్రాధాన్యతరిచ్చే బీఆర్ఎస్ పార్టీకే మద్దతు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఊరట్ల శివ, సోషల్ మీడియా వారియర్స్ ప్రతాప్ గౌడ్, రవి



సాగర్, రామాంజనేయులు, నర్సింలు, దొంతుల దుర్గయ్య, నాయకులు వెంకట్ గౌడ్, సలీం, కుతు బుద్దీన్, రాజు, మహబూబ్ తదితరులుపాల్గొన్నారు.

బైక్ అదుపు తప్పి యువకుడి మృతి

నవతెలంగాణ-నార్సింగి



నార్సింగి పట్టణం ఎస్సీ కాలనీ కి చెందిన దొంతి నరేష్ (25) వ్యవసాయంలో తల్లి దండ్రులకు సాయ పడుతూ, పెయింటింగ్ పను లు చేస్తూ ఉండే వాడు. మంగళవారం సాయంత్రం 6 గంటల ప్రాంతం లో నరేష్ తన ద్విచక్ర వాహనంపై స్వంత పనిపై అతివేగంగా రామాయం పేట వైపు వెళుతుండగా కాస్లాపూర్ వద్దకు రాగానే వాహనం అదుపు తప్పి కింద పడిపోయాడు. ఈ ఘటనలో తలకు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. అతి వేగంగా వెళుతూ పడిపోవడం వల్ల వాహనం దాదాపు 40 మీటర్ల వరకు రోడ్డుపై జారుతూ పోయిన ఆనవాళ్లు రోడ్డుపై కనబడుతున్నాయి. సంఘటనా స్థలానికి చేరుకున్న ఎస్ఐ అహ్మద్ మోహిఉద్దిన్ కేసు నమోదు చేసుకొని పోస్టుమార్టం నిమిత్తం మృత దేహాన్ని రామాయంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

అభివృద్ధి జరగాలంటే బీఆర్ఎస్‌కు ఓటు వేయాలి

నవతెలంగాణ- చేగుంట



దుబ్బాకలో అభివృద్ధి జరగాలంటే బీఆర్ఎస్‌కు ఓటు వేయాలని ఎంపీపీ మాసుల శ్రీనివాస్, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు మంచికట్ల శ్రీనివాస్, సీనియర్ నాయకులు రంగయ్యగారి రాజిరెడ్డిలు అన్నారు. దౌల్తాబాద్ మండలంలో మంగళవారం కేటీఆర్ తలపెట్టిన యువగర్జనకు పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున తరలివెళ్లారు. ఈ బైక్ ర్యాలీని వారు పార్టీ జండా ఊపి ప్రారంభించారు. బస్టాండ్ నుంచి సుమారు 2000 బైకులతో యువగర్జనకు ర్యాలీగా బయలుదేరారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు, ఎంపీటీసీలు, యువ అధ్యక్షులు, అన్ని గ్రామాల ప్రెసిడెంట్లు, భూత్ అధ్యక్షులు, కార్యకర్తలు నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

టిఫిన్ పెట్టు ఓటు పట్టు

నవ తెలంగాణ-టేక్మాల్



ఎన్నికల్లో నిలబడిన అభ్యర్థులు ఓటర్లను ఆకర్షించే ప్రయత్నం చేస్తు న్నారు. తాజాగా మండల కేంద్రమైన టేక్మాల్‌లో మంగళీవారం బహుజన్ ముక్తి పార్టీ అందోల్ ఎమ్మెల్యే అభ్యర్థి గుమ్మడి లక్ష్మీనరసింహ ప్రచారాన్ని ప్రారంభించారు. ఈ ఎన్నికలకు డబ్బునోడికి పేదోడికి మధ్యన జరుగు తున్న ఎన్నికలుగా ఆయన పేర్కొన్నారు. మానవత్వానికి మంచితనానికి మధ్యన జరుగుతున్న ఎన్నికలన్నారు. మండల కేంద్రమైన టేక్మాల్‌లోని హెూటల్లో అల్పాహారాన్ని అందిస్తూ, టిఫిన్ తిని ఓటు వేయాలని అభ్యర్థించారు. ప్రజలందరూ తనకు సానుకూలంగా ఉన్నారని చెప్పారు.

ఆరు గ్యారెంటీలను పక్కాగా అమలు చేస్తాం

మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు



నవతెలంగాణ-మెదక్

రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా సీఎం కేసీఆర్, కేటీఆర్‌లు మెదక్ ఎన్నికలపై ఎందుకింత శ్రద్ధ చూపుతున్నారని మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు ప్రశ్నించారు. మంగళవారం మెదక్ పట్టణంలోని రాందాస్ చౌరస్తాలో విజయశాంతి రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా మైనంపల్లి హన్మంతరావు మాట్లాడుతూ రాజుల కాలంలో రాజులు శాసించినట్లు తెలంగాణలో కేసీఆర్ ప్రభుత్వం ప్రజలను శాసిస్తున్నారన్నారు. మైనంపల్లిని అసెంబ్లీకి రానివ్వద్దు అని చెప్తున్నవంట నీ అబ్బా జాగీరా కేటీఆర్ అంటూ ఘాటుగా వ్యాఖ్యానించారు. పది రోజులు ఓపిక పడితే కల్వకుంట్ల కుటుంబాన్ని ఇంటికి పంపించడం ఖాయమన్నారు. తెలంగాణ ఇచ్చింది సోనియా అయితే బాగుపడుతుంది మాత్రం కల్వకుంట్ల కుటుంబమన్నారు. తాను ఎమ్మేల్యేగా ఉన్నప్పుడు పార్టీలు వేరైనా అక్క తమ్ముళ్లుగా విజయశాంతితో కలిసి పని చేశానని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీలను పక్కగా అమలు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కర్ణాటక కార్మిక శాఖ మంత్రి సంతోష్, కాంగ్రెస్ అభ్యర్థి రోహిత్, జీవన్ రావు, సుప్రభాత రావు, సురేందర్ గౌడ్, రాంచందర్, ఆంజనేయులు గౌడ్, హాఫీజ్, రమేష్ రెడ్డి, రమణ, బొజ్జ పవన్, లింగం, శేఖర్, ప్రభాకర్ రెడ్డి, గోపాల్ రెడ్డి, శ్రీనివాస్ చౌదరి, శంకర్, చల్ల నరేందర్, మున్న, గంగ నరేందర్, అఫ్జల్, భరత్ గౌడ్ తదితరులు ఉన్నారు.

నవతెలంగాణ

తల్లి కోసం తనయుడి ప్రచారం



నవతెలంగాణ-వెల్దుర్తి

అసెంబ్లీ ఎన్నికల్లో నర్సాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సునీత లక్ష్మారెడ్డి విజయం కోసం తనయుడు శ్రీనివాస్ రెడ్డి మంగళవారం గ్రామాలలో ఇంటింటి ప్రచారం నిర్వమించారు. మాసాయిపేట మండలం రామంతపూర్ తండాలో పార్టీ మండల అధ్యక్షుడు మాసాయిపేట సర్పంచి మధుసూదన్ రెడ్డి మరికొంతమంది నాయకులతో కలిసి ఇంటింటా ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ చేసిన సేవలను గుర్తించి ఓటర్లు బీఆర్ఎస్‌కు ఓటు వేయాలన్నారు. సబ్బండ వర్గాలను ఆదుకున్న ఘనత బీఆర్ఎస్‌దేనన్నారు. పింఛన్ అన్ని కులాలకు పెళ్లిళ్లకు ఆర్థిక సాయం రైతుబంధు రైతు బీమా 24 గంటల కరెంటు ఇవ్వడం బీఆర్ఎస్ ప్రభుత్వంతో సాధ్యమైందన్నారు. వీటిని దృష్టిలో పెట్టుకొని మూడోసారి తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్‌ను మరోసారి ముఖ్యమంత్రిని చేయాలన్నారు. అందుకు నర్సాపూర్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ అభ్యర్థి సునీత లక్ష్మారెడ్డిని గెలిపించుకుందామన్నారు.

పతి విజయం కోసం సతి ఆరాటం



నవతెలంగాణ-టేక్మాల్

పతిని గెలిపించేందుకు ఆరాటపడుతున్న తీరు మండలంలో అందరిని ఆలోచింప చేస్తుంది. మండలంలో అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ భార్య పద్మావతి మంగళవారం మవండలంలోని కోరంపల్లిలో ఇంటింట ప్రచారం చేశారు. స్థానిక నాయకుడైన క్రాంతి కిరణ్, అందోల్ అభివృద్ధిలో తనకంటూ ముద్ర వేసుకున్నారని అన్నారు. అభివృద్ధి కావాలంటే స్థానిక నాయకత్వానికి బలపరచాలన్నారు. కెసిఆర్ నాయకత్వంలో ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందే అన్నారు. కళ్యాణ లక్ష్మీ, రైతుబంధు, రైతు బీమా, కెసిఆర్ కిట్, ప్రతి ఇంటికి పెన్షన్ పథకాన్ని అందిస్తున్నారు . ఇంటింటికి నల్ల వంటి అనేక సంక్షేమ పథకాలు తీసుకొచ్చిన ఘనత తెలంగాణ ప్రభుత్వం అన్నారు. మరొక్కసారి స్థానిక నాయకుడైన క్రాంతి కిరణ్‌కు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చింత స్వప్న రవి వీరన్న వరలక్ష్మి ప్రజా భాస్కర్, మాజీ ఎంపీటీసీ బోరంపల్లి సర్పంచ్ శ్రీనివాస్, సిద్ధాన్న కల్పన, కార్యదర్శి అవినాష్ కుమార్, రమేష్ నాయక్, వసంత్, షబానా, ఉన్నారు.

కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్‌లో చేరిక



నవతెలంగాణ-దుబ్బాక/దుబ్బాక రూరల్

మండల పరిధిలోని పెద్ద చీకోడ్ గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ సభ్యురాలు ఇనుప వజ్రవ్వ, ఇనుప రాజశేఖర్ మాజీ ఎమ్మెల్సీ ఫారూక్‌హుస్సేన్ ఆధ్వర్యంలో మంగళవారం కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లో చేరారు. వారికి ఫారూక్ హుస్సేన్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మెదక్ ఎంపీ, బీఆర్ఎస్ దుబ్బాక ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డి గెలుపు కోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తామన్నారు. సర్పంచ్ తౌడ శ్రీనివాస్, మండల కో ఆప్షన్ సభ్యులు ఇస్మాయిల్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సంఘం ప్రభాకర్ పలువురున్నారు.

దుబ్బాకలో బీఆర్ఎస్‌దే విజయం



నవతెలంగాణ-తొగుట

ప్రజా సంక్షేమ పథకాలతో బీఆర్ఎస్ పార్టీ దుబ్బాకలో విజయం సాధిస్తుందని ఆ పార్టీ మండల అధ్యక్షుడు జీడిపల్లి రాంరెడ్డి, సిద్దిపేట ఆత్మ కమిటీ చైర్మన్ మండల ఇంచార్జ్ ప్రభాకర్ వర్మ అన్నారు. మంగళవారం దౌల్తాబాద్ లో కేటీఆర్ రోడ్ షో సందర్భంగా మండలంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు, నామినేటెడ్ ప్రతినిధులు,సర్పంచ్ లు,ఎంపీటీసీ లు,నాయకులు, కార్యకర్తలు భారీగా తరలి వెళ్లారు.

ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డిని గెలిపించుకుందాం



నవతెలంగాణ-మిరుదొడ్డి : మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ టీఎస్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు బీఆర్ఎస్ దుబ్బాక ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డి గెలుపే లక్ష్యంగా పని చేస్తున్నామని టీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ డప్పు శివరాజ్ మాదిగ అన్నారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో ఎమ్మార్పీఎస్ టీఎస్ నాయకత్వం మొత్తం గడపగడపకు విస్తృతంగా ప్రచారం చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఉపాధ్యక్షులు సిద్దినీ రాజమల్లయ్య మాదిగ, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ముత్యాల భూపాల్ మాదిగ, మండల కమిటీ నాయకులు మాయాస ప్రశాంత్ ముత్యాల ప్రవీణ్ కాస్తి శ్రీనివాస్ కాస్త పోచయ్య రమేష్ లోకేష్ పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్ గెలుపు ఖాయం



నవ తెలంగాణ- గజ్వేల్

ముఖ్యమంత్రి కేసీఆర్‌ను లక్ష మెజార్టీతో గెలిపిస్తామని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని 15 వార్డు కౌన్సిలర్ ఉప్పల మెట్టయ్య ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రతిపక్షాలు ఎన్ని కుట్రలు చేసినా మూడోసారి అధికారం బీఆర్ఎస్‌దే అన్నారు. కాంగ్రెస్ పార్టీ మాటలు మాత్రమే చెప్తుందని, కేసీఆర్ హామీలు ఇవ్వని పథకాలు కూడా ప్రవేశపెట్టి దేశంలో ఇప్పుడు గొప్ప నాయకుడిగా పేరు తెచ్చుకున్నారన్నారు. గజ్వేల్‌లో గులాబీ జెండా ఎగరడం ఖాయమన్నారు.

సీఎం కేసీఆర్‌కు లక్ష మెజార్టీ ఖాయం



నవ తెలంగాణ- గజ్వేల్

ముఖ్యమంత్రి కేసీఆర్‌ను లక్ష మెజార్టీతో గెలిపిస్తామని గజ్వేల్ మండలం బురుగుపల్లి గ్రామానికి సర్పంచ్ విజయవర్ధన్ రెడ్డి అన్నారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో మంగళవారం గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అన్ని సామాజిక వర్గాలకు భవనాలతో పాటు ప్రత్యేక నిధి మంజూరు చేశారని తెలిపారు. ఇక్కడ బీజేపీ, కాంగ్రెస్‌లకు బలం లేదన్నారు.

ప్రతి ఒక్కరూ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి

- ఎలాంటి ప్రలోభాలకు లోనుకావద్దు
- కలెక్టర్ డాక్టర్ శరత్





నవతెలంగాణ-సంగారెడ్డి

ప్రతీ ఒక్కరూ తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకుని ప్రజాస్వామ్య పరిరక్షణలో భాగస్వాములు కావాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ శరత్ పిలుపునిచ్చారు. స్వీప్ కార్యక్రమాల్లో భాగంగా ఉద్యోగులు, అధికారులు, కళాకారులు, వివిధ వర్గాల ప్రజలు, యువత, విద్యార్థులు యువజన సంఘాల ప్రతినిధులు,స్వచ్ఛంద సంస్థలు, ట్రాన్స్ జెండర్లు, భద్రతా దళాలు, మహిళలతో మంగళవారం సంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ నుంచి అంబేద్కర్ స్టేడియం గ్రౌండ్స్ వరకు పెద్ద ఎత్తున ఓటరు అవగాహనా ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. మనది అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమని, 18 ఏండ్లు నిండిన ప్రతీ ఒక్కరికి ఓటు హక్కు ఉంటుందన్నారు. ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేసే అవకాశం ఒక్క ఓటుకు మాత్రమే ఉందని, ప్రతీ ఒక్కరు తమ ఓటు హక్కు సద్వినియోగం చేసుకునేలా చైతన్య పరచాలని కోరారు. ఓటర్లు స్వేచ్ఛగా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని, ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా నైతికంగా ఓటు వేయాలని సూచించారు. జిల్లా ఎస్పీ రూపేష్ మాట్లాడుతూ.. ఓటు వజ్రాయుధం లాంటిదని, బుల్లెట్ కన్నా బ్యాలెట్ ఎంతో గొప్పదన్నారు. ఓటు మన హక్కుని, ప్రజాస్వామ్యంలో గొప్ప ఘట్టం ఎన్నికలన్నారు. విద్యార్థులు, యువత తాము ఓటు వేయడంతో పాటు తమ ఇంట్లో అందరూ ఓటు వేసేలా చైతన్య పర్చాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, అదనపు ఎస్పి అశోక్, జిల్లా అధికారులు, డిఆర్ఓ నగేష్, ఉద్యోగులు, యువత, యువజన సంఘాల, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, విద్యార్థులు, ట్రాన్స్ జెండర్లు, మహిళలు, వివిధ వర్గాల ప్రజలు, కళాకారులు, ప్రత్యేక భద్రతా దళాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్, బీజేపీల మాటలు నమ్మొద్దు

- ఎమ్మెల్యే మదన్ రెడ్డి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సునితా రెడ్డి



నవతెలంగాణ-నర్సాపూర్

బీఆర్ఎస్ ప్రభుత్వంపై కాంగ్రెస్, బీజేపీ నాయకులు చేస్తున్న అసత్య ప్రచారాలను ప్రజలు నమ్మవద్దని ఎమ్మెల్యే మదన్ రెడ్డి అన్నారు. మంగళవారం నర్సాపూర్ మండల పరిధిలోని సీతారాంపూర్, రుస్తుంపేట్, ఆవంచ, మాడాపూర్, తుల్జారంపేట్, రామచంద్రాపూర్ గ్రామాలలో బీఆర్ఎస్ అభ్యర్థి సునీత రెడ్డిని గెలిపించాలని కోరుతూ బి ఆర్ఎస్ అభ్యర్థి సునీత రెడ్డితో కలిసి ఎమ్మెల్యే మదన్ రెడ్డి ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలు ఆచరణలో అమలు కావన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. కేసీఆర్ మూడవసారి మళ్లీ ముఖ్యమంత్రి కావాలంటే బీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థి సునీత రెడ్డిని ప్రజలు అత్యధిక ఓట్లు వేసి గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు. అనంతరం బీఆర్ఎస్ అభ్యర్థి సునీత రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రతి గడపగడపకు ఏదో ఒక రూపంలో చేరుతున్నాయన్నారు. ప్రజలు తనను ఆశీర్వదించి ఓట్లు వేసి గెలిపించాలని ఆమె ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్ర గౌడ్, జెడ్పీటీసీ భబ్యనాయక్, మండల పరిషత్ వైస్ చైర్మన్ వెంకట నర్సింగ్ రావు, ఎంపీటీసీలు సంధ్యారాణి, శోభ, మేఘమాల, సర్పంచులు కరుణాకర్, ఉమ్లా, ఆంజనేయులు సామ్యా నాయక్, శ్రీశైలం, నాయకులు శ్రీధర్ గుప్తా, సంతోష్ రెడ్డి, తిరుపతి రెడ్డి, మధుసూదన్ రెడ్డి , నరసింహారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, శ్యామ్, విజయ్ కుమార్, రాములు, శ్యామ గౌడ్, రత్నయ్య పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌తోనే ఉద్యోగుల సమస్యలు పరిష్కారం

- పీఆర్‌టీయూ రాష్ట్ర మాజీ అధ్యక్షులు మోహన్ రెడ్డి



నవతెలంగాణ-మెదక్

బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తేనే ఉపాధ్యాయ, ఉద్యోగ, కార్మికుల సమస్యలు పరిష్కారం అవుతాయని పిఆర్టియు రాష్ట్ర మాజీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ మోహన్ రెడ్డి అన్నారు. మంగళవారం మెదక్ పట్టణంలోని బీఆర్ఎస్ జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తాను 26 ఏళ్ల పాటు పిఆర్టియు రాష్ట్ర అధ్యక్షునిగా పనిచేశానని, ఉద్యోగుల సమస్యలు తనకు తెలుసన్నారు. వాటిని పరిష్కరించే ఏకైక ప్రభుత్వం బిఆర్ఎస్ ప్రభుత్వమేనని చెప్పారు. రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ ఫలాలు అందించిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందన్నారు. వ్యవసాయ రంగానికి ప్రాధాన్యతనిస్తూ 24 గంటలు ఉచిత కరెంట్, రైతు బంధు, రైతు బీమా పథకాలను ప్రవేశపెట్టినట్లు తెలిపారు. రిటైర్డ్ ఉద్యోగస్తులకు హెల్త్ కార్డు చేసి కార్పొరేట్ ఆసుపత్రిలో మెరుగైన వైద్యం అందించనున్నట్లు తెలిపారు. కేసీఆర్ తిరిగి అధికారంలోకి వస్తేనే ఉద్యోగుల సమస్యలన్నీ పరిష్కారం అవుతాయన్నారు. మెదక్‌లో బీఆర్ఎస్ అభ్యర్థి పద్మాదేవేందర్ రెడ్డికి ఉద్యోగస్తులు, రిటైర్డ్ ఉద్యోగస్తులు, కార్మికులు సంపూర్ణ మద్దతి ఇచ్చి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో మెదక్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ రాగి అశోక్, కౌన్సిలర్ కిషోర్, నాయకులు లింగారెడ్డి పాల్గొన్నారు.

ప్రతీ చోటా ఐవోటీ

- ప్రజ్ఞ వ్యవస్థాపకుడు, ముఖ్యకార్యనిర్వహణాధికారి శ్రీని దాట్ల



నవతెలంగాణ-పటాన్‌చెరు

ఆరోగ్య సంరక్షణ, శక్తి నిర్వహణ, వ్యవసాయ ఆటోమేషన్, పర్యావరణ పర్యవేక్షణల నుంచి స్మార్ట్ నగరాల వరకు ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ (ఐవోటీ)ను ప్రతిచోటా వినియోగిస్తున్నట్లు ప్రజ్ఞ వ్యవస్థాపకుడు, ముఖ్య కార్యనిర్వహణాధికారి శ్రీని దాట్ల చెప్పారు. గీతం పూర్వ విద్యార్థి (1991వ బ్యాచ్) కూడా అయిన ఆయన మంగళవారం 'వివిధ అప్లికేషన్లలో ఐవోటీ నోడ్ల రూపకల్పన' అనే అంశంపై ప్రసంగించారు. గీతం స్కూల్ ఆఫ్ టెక్నాల జీలోని ఈఈసీఈ విభాగం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆరు రోజుల అధ్యాపక వికాస కార్యక్రమం రెండో రోజు ఆయన పాల్గొని, తన విస్తత పరిశ్రమ అనుభవాన్ని సదస్యులతో పంచుకున్నారు. ఐవోటీ సర్వవ్యాప్తి అని, అధునాతన సాంకేతి కతలను నడపడానికి, సామర్థ్యాన్ని మెరుగుపరచడంలో దాని ఆవశ్యకతను నొక్కిచెప్పారు. గోప్యత, భద్రత, నైతిక పరిగణనలపై పరస్పరం అనుసంధానించిన పరికరాల చిక్కులను అర్థం చేసుకోవడం ప్రాముఖ్యతను కూడా ప్రస్తావించారు. దూరంగా ఉన్న రోగుల పర్యవేక్షణ, ఎక్కడో ఉన్న ఆస్తుల పర్యవేక్షణ, స్మార్ట్ ఫ్యాక్టరీలో ఐవోటీ వినియోగాలతో పాటు పారాబాయిల్డ్ రెస్ట్ ఇండస్ట్రీలో ఐవోటీ వాడకం, సిమెన్స్ కర్మాగారం, నిర్ణయాలు తీసుకునే సాంకేతికత, చిరుతిళ్ల కర్మాగారంలో ఐవోటీ సాయంతో స్వయం ప్రతిపత్తి నియంత్రణ వంటి ఉదాహరణలను ఆయన వివరించారు.ఈ అధ్యాపక వికాస కార్యక్రమంలో పాల్గొన్న అధ్యాపకులు ఐవోటీ వినియోగంలో తలెత్తే సవాళ్లపై ప్రశ్నించి, మరింత అవగాహనను ఏర్పరచుకున్నారు. ప్రొఫెసర్ పి.ఈశ్వర్‌తో కలిసి కార్యక్రమ సమన్వయకర్త ప్రొఫెసర్ కె.మంజునాథాచారి అతిథిని సత్కరించారు. కాగా, 'సామాజిక ప్రయోజనం కోసం ఐవోటీ వినియోగం' అనే అంశంపై డాక్టర్ అమిత్ అగర్వాల్, 'బోరాన్ నైట్రైడ్ సవాళ్లు, అవకాశాలు' అనే అంశంపె డాక్టర్ శంతను సాహ ప్రసంగించారు. ఈ ఎఫ్‌డీపీ నవంబర్ 25 వరకు కొనసాగుతుందని, ఐవోటీ వినియోగంతో వీఎల్ఎస్ఐలో అవకాశాలు, సవాళ్ల గురించి సమగ్ర అవగాహనను అందిస్తుందని నిర్వాహకులు తెలిపారు.

పోలింగ్ ప్రక్రియ సజావుగా నిర్వహించాలి



నవతెలంగాణ-సిద్దిపేటకలెక్టరేట్

మైక్రో అబ్జర్వర్లు ఎన్నికల ప్రక్రియలో ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా మార్గదర్శకాల ప్రకారం క్రిటికల్ పోలింగ్‌స్టేషన్‌లో ప్రక్రియ సజావుగా నిర్వహించేందుకు ఏర్పాట్లను ముందస్తుగా పరిశీలించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ అన్నారు. హుస్నాబాద్, సిద్దిపేట నియోజకవర్గాలకు ఎస్.భోజ్, దుబ్బాక, గజ్వేల్ నియోజకవర్గాలకు మన్మోహన్‌ప్రసాద్‌లను లబ్జర్వర్లుగా నియమించారు. ఎన్నికల ప్రక్రియలో భాగంగా మంగళవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో జిల్లా మాస్టర్ ట్రెనింగ్ ప్రధాన అధికారి అయోధ్యరెడ్డి బృందం శిక్షణ ఇచ్చారు. ఈవీఎం మిషన్లలో బ్యాలెట్‌యూనిట్, వీవప్యాట్, యూనిట్ కంట్రోల్, యూనిట్ అనుసంధానం, ఆపరేట్ చేసే విధానం, పోలింగ్ డే రోజు మాక్ ప్రక్రియ గురించి పోలింగ్ ప్రక్రియ ముగిసే వరకు ప్రతి విషయం గురించి అవగాహన కలిగి ఉండాన్నారు. రెండు రోజుల పాటు శిక్షణ తరగతుల్లో ప్రతి ఒక్క మైక్రో అబ్జర్వర్ పాల్గొని మాస్టర్ ట్రైనర్ తెలిపిన విధంగా ఎలాంటి సందేహాలున్నా నివృత్తి చేసుకొని సద్వినియోగం చేసుకొని క్రిటికల్ పోలింగ్ స్టేషన్లలో ఎర్రర్ ఫ్రీ ఎలక్షన్ కండక్ట్ చేసే విధంగా చూడాలని ఆదేశించారు.



ఫ్లెక్సీని ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్

ఈవీఎం ద్వారా ఓటు వేసే విధానంపై ముద్రించిన ఫ్లెక్సీని జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ మంగళవారం ఆవిష్కరించారు. జిల్లాలోని ప్రతి పోలింగ్ కేంద్రంలో ఈవీఎం ద్వారా ఓటు వేసే విధానంపై ఫ్లెక్సీని ప్రదర్శిస్తామన్నారు. కార్యక్రమంలో డిపిఆర్ఓ రవికుమార్, ఎలక్షన్ సూపరింటెండెంట్ రామేశ్వర్ తదితరులున్నారు.

చెరకు రైతులకు బకాయిలు ఇప్పించే బాధ్యత మాదే

- ఎమ్మెల్యే మాణిక్‌రావు



నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ నియోజకవర్గంలోని కొత్తూరు(బీ) గ్రామ పరిధిలో గల ట్రైడెంట్ చక్కెర పరిశ్రమ ప్రయివేటు యాజమాన్యానికి చెందినది అయినప్పటికీ.. వారిపై ప్రభుత్వం తరపున ఒత్తిడి తీసుకువచ్చి రైతులకు బకాయిలు ఇప్పించేందుకు అన్ని విధాలా ప్రయత్నాలు చేస్తున్నామని.. ఆ బకాయిలు ఇప్పించే బాధ్యత తమదే అని స్థానిక ఎమ్మెల్యే మాణిక్ రావు అన్నారు. స్థానిక ఎన్నికల క్యాంపు కార్యాలయంలో టీఎస్ ఐడీసీ చైర్మెన్ మహమ్మద్ తన్వీర్, ఎస్సీ కార్పొరేషన్ చైర్మెన్ వై.నరోత్తం, డీసీఎంఎస్ చైర్మెన్ శివకుమార్, ఎన్నికల పరిశీలకులు దేవి ప్రసాద్‌లతో కలిసి మంగళవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. పరిశ్రమ యజమాన్యం మొండిగా వ్యవహరిస్తున్నందునే ప్రభుత్వ పరంగా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టి రైతులకు బకాయి డబ్బులను రైతులకు ఇప్పించే విధంగా చర్యలు చేపడుతున్నామన్నారు. రైతులకు సదరు యాజమాన్యం రూ.18 కోట్లు బకాయి ఉండగా.. ప్రభుత్వ ఒత్తిడితో రూ.9కోట్లను చెల్లించిందని.. మిగతా బకాయిని కూడా చెల్లించేలా చర్యలు తీసుకుంటామన్నారు. ప్రస్తుతం పరిశ్రమ ఆర్ఆర్ ఆక్ట్ పరిధిలో ఉండడంతో.. చెల్లింపుల్లో జాప్యం జరుగుతున్నదని రైతులెవరూ అధైర్యపడాల్సిన అవసరం లేదన్నారు. పలువురు ఎన్నికల వలసదారులు వచ్చి జహీరాబాద్ ప్రాంతంలో అలజడులు సృష్టించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని.. ఇది మంచి పరిణామం కాదని హెచ్చరించారు. నిన్నటి వరకు నిమ్జ్ పేరు మీద రాజకీయాలు చేసి నేడు చెరుకు రైతుల గురించి మాట్లాడడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. గతంలో చక్కెర పరిశ్రమ మంత్రిగా ఉన్న నాయకులు పరిశ్రమను ఎందుకు ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకోలేదన్నారు. స్థానిక షుగర్ కేన్ కమిషనర్ పరిశ్రమ జోన్ పరిధిలో ఉన్నందున ఇక్కడి చెరకును ఇతర రాష్ట్రాలకు తరలించకూడదని నోటీస్ ఇవ్వడం హేయ మైనా చర్య అని.. ఈ చర్యకు వ్యతిరేకంగా డీసీఎంఎస్ ఆధ్వర్యంలో వెంటనే నోటీసులను విరమించుకోవాలి జీవోను రద్దు చేయాలని విజ్ఞప్తి చేశామన్నారు. దాని అనుగుణంగా ఆ జీవోను రద్దు చేశారన్నారు. రైతులు నిర్భయంగా తమ చేరుకును ఎక్కడికైనా ఏ పరిశ్రమ కైనా విక్రయించుకోవచ్చన్నారు. ఈ సమావేశంలో నాయకులు సుధీర్, బాబి, నర్సింలు, ప్రభువు గౌడ్, బాల్రెడ్డి, గుండప్ప యాదవ్ పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి బీఆర్ఎస్‌కు ఓటెయ్యండి

- గిరిజన తండాల్లో సునితాలక్ష్మారెడ్డి కోడళ్లు ఇంటింటి ప్రచారం



నవతెలంగాణ-కొల్చారం

తొమ్మిది సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసి బీఆర్ఎస్‌కు ఓటు వేయాలని కొల్చారం జెడ్పిటిసి సభ్యురాలు ముత్యంగారి మేఘమాల సంతోష్ తెలిపారు. మంగళవారం బిఆర్ఎస్ అభ్యర్థి సునీత లక్ష్మారెడ్డి విజయం కోసం ఆమె ఇద్దరు కోడళ్ళు రుత్విక రెడ్డి, కీర్తి రెడ్డిలు మండలంలోని వరిగుంతం, సీతారాం తండా, కుడి చెరువు తండా, వసురంతండాలలో స్థానిక బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఇంటింటికి తిరుగుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో కార్యకర్తలను, గ్రామస్తులను ఉద్దేశించి జెడ్పిటిసి సభ్యురాలు మేఘమాల సంతోష్ మాట్లాడారు. తొమ్మిది సంవత్సరాలలో సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో జరిగిన అభివృద్ధి పనులు ఇంకా ముందుకెళ్లాలంటే బీఆర్ఎస్ అభ్యర్థి సునీత లక్ష్మారెడ్డిని గెలిపించాలని ఆయా గ్రామాల ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మూడు పర్యాయాలు నర్సాపూర్ ఎమ్మెల్యేగా, మంత్రిగా పనిచేసిన సునీత లక్ష్మారెడ్డికి మండలంలోని అన్ని గ్రామాల సమస్యలు తెలుసనని ఆమె ఎమ్మెల్యేగా ఎన్నికైతే కొల్చారం మండలం అన్ని రంగాలలో మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మంజుల కాశీనాథ్, మాజీ జెడ్పిటిసి సభ్యులు శ్రీనివాస్ రెడ్డి, మాజీ సిడిసి చైర్మన్ నరేందర్ రెడ్డి, సహకార సంఘం అధ్యక్షులు చిన్నారపు ప్రభాకర్, మాజీ సర్పంచ్ శ్రీధర్ గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షులు వీరేశం, మండల పార్టీ అధ్యక్షులు గౌరీ శంకర్, యువజన విభాగం మండల అధ్యక్షులు సంతోష్ రావు, యువజన విభాగం జిల్లా నాయకులు రవితేజ రెడ్డి, నాయకులు నాగరాజు, రవీందర్, శ్రీకాంత్, సోమ నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

బంగారు తెలంగాణ దిశగా బాటలు

బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సతీమణి కొత్త మంజులతరెడ్డి



నవతెలంగాణ దుబ్బాక రూరల్

రాష్ట్రంలో పదేండ్ల సీఎం కేసీఆర్ పాలనలో అభివృద్ధి జరిగి బంగారు తెలంగాణ దిశగా బాటలు వేసుకున్నామని, మరోసారి కేసీఆర్‌ను గెలిపించుకోవాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త ప్రభాకర్ సతీమణి మంజులత రెడ్డి అన్నారు. మంగళవారం దుబ్బాక మండలంలోని అరెపల్లి, అచ్చుమైపల్లి, పర్శరం నగర్, కమ్మర్పల్లి గ్రామాల్లో జెడ్పీ చైర్పర్సన్ వేలేటి రోజాశర్మ, ఎంపీపీ కొత్త పుష్పలతతో కలిసి ఆమె ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. తొమ్మిదేళ్ల ఎంపీగా ఉన్న కొత్త ప్రభాకర్‌రెడ్డి నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశారని, ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న ఆయనను ప్రజలు దీవించాలని కోరారు. రాజకీయాలకు రాకముందే కేపీఆర్ ట్రస్ట్ పేరుతో సేవా కార్యక్రమాలు నిర్వహించిన ఘనత ప్రభాకర్‌రెడ్డిదన్నారు. ప్రజల ఆశీస్సులతో ప్రభాకర్‌రెడ్డి కోలుకుంటున్నారని తెలిపారు. కాంగ్రెస్, బీజేపీకి బుద్ధి చెప్పి కారు గుర్తుకు ఓటు వేసి ప్రభాకర్‌రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. బీజేపీ, కాంగ్రెస్ చెప్పే మాయ మాటలను ప్రజలు నమ్మవద్దన్నారు. ఆ పార్టీలు గెలిస్తే తెలంగాణ అభివృద్ధి మరో 20 సంవత్సరాలు వెనక్కి వెళ్తుందన్నారు. బీజేపీ ఎమ్మెల్యే రఘునందన్‌రావు మూడేళ్ల పాలనలో నియోజకవర్గానికి చేసిందేమీ లేదన్నారు. బీఆర్ఎస్ పాలనలో గడపగడపకు సంక్షేమం ఫలాలను అందించిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందన్నారు. కార్యక్రమంలో జెడ్పీ చైర్ పర్సన్ వెలేటి రోజా రాధ కృష్ణ శర్మ,ఎంపీటీసీ రాంరెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సోలిపేట సతీష్ రెడ్డి తదితరులు ఉన్నారు.

మోహన్‌రెడ్డి మృతి పట్ల ఎమ్మెల్యే తీవ్ర సంతాపం



నవతెలంగాణ-రామచంద్రాపురం : బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వెన్నవరం మోహన్ రెడ్డి అకాల మరణం పార్టీకి తీరని లోటని పటాన్‌చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. రామచంద్రాపురం పట్టణానికి చెందిన మోహన్‌రెడ్డి మంగళవారం తెల్లవారుజామున గుండెపోటుతో మతి చెందారు. సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యే హుటాహుటినా.. ఆసుపత్రికి వెళ్లి, పార్థివ దేహానికి నివాళ్లర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో చురుగ్గా పాల్గొంటూ పార్టీ విజయానికి అహర్నిశలు కషి చేస్తున్న మోహన్ రెడ్డి మరణం తీవ్రంగా కలిచి వేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. మోహన్ రెడ్డి అంతిమయాత్రకలో మాజీ ఎమ్మెల్సీ భూపాల్ రెడ్డి, కార్పొరేటర్లు పుష్ప నగేష్, సింధు ఆదర్శ రెడ్డి, మెట్టుకుమార్ యాదవ్, బిజెపి రాష్ట్ర నాయకులు గోదావరి అంజిరెడ్డి, మరియు వివిధ పార్టీలకు చెందిన నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని సంతాపాన్ని తెలియజేశారు.

కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లో చేరికలు



నవతెలంగాణ-కౌడిపల్లి

కాంగ్రెస్ పార్టీ నుంచి 100 మంది కార్యకర్తలు బీఆర్ఎస్ నర్సాపూర్ అభ్యర్థి సునీత లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరారు. పార్టీలో చేరిన వారికి పార్టీ కండువా కప్పి బీఆర్ఎస్ పార్టీలో చేర్చుకున్నారు.ఇటీవల కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బీఆర్ఎస్ లో చేరిన గాలి అనిల్ కుమార్, నాగసన్పల్లి సర్పంచ్ ఎల్లంల ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీలో చేరినట్లు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నగసన్ పల్లి లింగం తెలిపారు. గత 30 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలో మండల అధ్యక్షునిగా యూత్ అధ్యక్షునిగా సేవలు అందించినా గుర్తింపు లేదని ఆయన ఆవేదన వ్యక్తం చెందారు. 30 సంవత్సరాల నుంచి సేవ చేసిన వారిని గుర్తించకుండా ఇటీవల రాజకీయాల్లోకి వచ్చిన వారిని డబ్బులు తీసుకొని టికెట్ ఇవ్వడం బాధించిందన్నారు. నర్సాపూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అంచలంచలుగా ఎదగడానికి ముఖ్య కారణం గాలి అనిల్ కుమార్ అని ఆయన తెలిపారు. ఇటీవల తెలంగాణ రాష్ట్రంలో రాహుల్ గాంధీ జూడో యాత్రలో గాలి అనిల్ యాత్ర విజయవంతం చేయడానికి ఎంతో డబ్బులు ఖర్చు పెట్టారన్నారు. ఈ కార్యక్రమంలో రాజు, మల్లేశం, ఖుషి, శ్రీనివాస్, కృష్ణ నర్సింగరావు, సురేష్, రాజు, బాలయ్య, అశోక్, వద్ది యాదగిరి, చింతల గారి శంకరయ్య, లక్ష్మయ్య, కార్తీక్‌తో పాటు 100 మంది బిఆర్ఎస్ పార్టీలో చేరారు.

సునితా లక్ష్మారెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలి

- యువత నాయకులు మంచ శ్రీరాం



నవతెలంగాణ/తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)

నర్సాపూర్ నియోజక వర్గం బీఆర్ఎస్ అభ్యర్థి వాకిటి సునితా లక్ష్మారెడ్డిని బారి మెజారిటీతో గెలిపించాలని బీఆర్ఎస్ పార్టీ యువత నాయకులు మంచ శ్రీరాం ప్రజలను కోరారు. మంగళవారం మండలంలోని పర్కిబండ పరిధిలోని తుపాకులపల్లి గ్రామంలో గ్రామ కమిటీ అధ్యక్షులు బొల్లెబోయిన నర్సింలు ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సంక్షేమ పథకాలు అందిరికి అంది ప్రతి ఒక్కరు సుఖంగా ఉండాలంటే తిరిగి మూడో సారి బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రావాలని సూచించారు. ప్రతి ఒక్కరు అభ్యర్థి సునితా లక్ష్మారెడ్డికి ఓట్లేసి గెలించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గాంతి మహేష్, ఆశం, నర్సింలు, నిమ్మల శేఖర్, రావుల రవి, గాంతి అశోక్, నాగరాజు, మహేష్, ఎల్లం, వినోద్, ప్రభాస్ పాల్గొన్నారు.

పోస్టల్ బ్యాలెట్ విధానం సులభతరం



నవతెలంగాణ-గజ్వేల్ : రాష్ట్రంలో జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికలలో ఉద్యోగ ఉపాధ్యాయులకు పోస్టల్ బ్యాలెట్‌ను వారివారి శిక్షణ కేంద్రంలో వినియోగించే సదుపాయం కల్పించినట్లు టీఎస్‌యుటిఎఫ్ రాష్ట్ర నాయకులు వి.సత్యనారాయణ అన్నారు. హుస్నాబాద్ శిక్షణ కేంద్రంలోని పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకున్నారు. ఈసారి శిక్షణ కేంద్రంలో ఓటు వేసే విధానం ప్రవేశపెట్టడం చాలా సులభతరమైందన్నారు. రాష్ట్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ శ్రీ వికాస్ రాజ్ కి సత్యనారాయణ కృతజ్ఞతలు తెలిపారు.

సీఎం కేసీఆర్‌కు భారీ మెజార్టీ తెస్తాం



నవ తెలంగాణ -గజ్వేల్ : సీఎం కేసీఆర్‌కు గజ్వేల్ మండలంలో భారీ మెజార్టీ తీసుకొస్తామని ఎంపీపీ అమరావతి శ్యామ్ మనోహర్ అన్నారు. మంగళవారం ఆమె మాట్లాడుతూ గజ్వేల్ మండలం దాచారం గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మూడోసారి ముఖ్యమంత్రి కేసీఆర్‌కు భారీ మెజార్టీ తీసుకొస్తామన్నారు. ప్రతి ఇంటికి తెలంగాణ సంక్షేమ పథకాలు అందినట్లు గుర్తు చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ మూడోసారి గజ్వేల్ నుంచి పోటీ చేయడంతో అభివృద్ధి మరింత జరుగుతుందని చెప్పారు.

పల్లెపహాడ్‌లో బీఆర్ఎస్ బైక్ ర్యాలీ



నవతెలంగాణ-తొగుట : సీఎం కేసీఆర్‌కు మద్దతుగా గజ్వేల్ నియోజకవర్గం ఆర్అండ్ఆర్‌కాలనీ, పల్లెపహాడ్ గ్రామంలో మంగళవారం బైక్‌ర్యాలీ నిర్వహించారు. మూడోసారి ముఖ్యమంత్రి కేసీఆర్ విజయం సాధిస్తారని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు,యువకు లు భారీ ఎత్తున పాల్గొన్నారు.

మున్సిపల్‌లో కేసీఆర్‌కు భారీ మెజార్టీ ఖాయం



నవ తెలంగాణ- గజ్వేల్

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో సీఎం కేసీఆర్‌కు భారీ మెజార్టీ ఖాయమని కౌన్సిలర్ రహీమొద్దీన్ అన్నారు. మంగళవారం మున్సిపల్ పరిధిలోని 10వ వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. పది సంవత్సరాలుగా అనేక అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి ముఖ్యమంత్రి కేసీఆర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో ఎదురులేని శక్తిగా బీఆర్ఎస్

నవతెలంగాణ-మర్కుక్

రాష్ట్రంలో ఎదురులేని శక్తిగా బీఆర్ఎస్ మారిందని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు దుద్దెడ నర్సింలుగౌడ్ అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ గజ్వేల్ అసెంబ్లీ బీఆర్ఎస్ అభ్యర్థి సీఎం కేసీఆర్‌ను లక్ష మెజారిటీతో గెలిపించుకోని రాష్ట్రానికి కానుక ఇవ్వనున్నామన్నా రు. ప్రజలలో బీఆర్ఎస్ ఆదరణ చూసి బీజేపీ నాయకుల గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయన్నారు.



ఆర్టీసీ ఆదర్శ ఉద్యోగులకు అభినందన



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

హుస్నాబాద్ ఆర్టీసీ ఆదర్శ ఉద్యోగులకు మంగళవారం ఆర్టీసీ డిపోలో మేనేజర్ వెంకటేశ్వర్లు అభినందన సభ ఏర్పాటు చేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్టీసీ ఉద్యోగులందరూ కష్టపడి హుస్నాబాద్ డిపోను లాభాల బాటలో తీసుకురావాలన్నారు. డ్రైవర్, కండక్టర్స్ సెల్ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయరాదని సూచించారు. అక్టోబర్‌లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన ఉద్యోగులకు సన్మాన పత్రాలు అందజేశారు. అత్యధిక ఆదాయం తీసుకు వచ్చిన డ్రైవర్, కండక్టర్స్‌కి నగదు బహుమతులు అందజేశారు. వివాహ శుభకార్యాలకు బస్‌లు బుకింగ్ చేపించిన ఉద్యోగులకు నగదు బహుమతులు అందజ స్తామన్నారు. డిపో సూపరింటెంట్ శ్రీధర్, అకౌంటెంట్ లక్ష్మా రెడ్డి, ఎంఎంఫ్ సమ్యూల్ ఉద్యోగులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరికలు



నవతెలంగాణ-దుబ్బాక రూరల్

అక్బర్‌పేట్ భూంపల్లి మండల పరిధిలోని పోతరెడ్డి పేట్ గ్రామానికి చెందిన కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు చెంది న నలుగురు కార్యకర్తలు రాజీనామా చేశారు. మంగళవా రం మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. మెదక్ ఎంపీ, దుబ్బాక బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న కొత్త ప్రభాకర్‌రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపిస్తామని తాజా కార్యకర్తలు తెలిపారు. సర్పంచ్ పుట్లగారి శంకర్, సీనియర్ నాయకులు పేరుడి దయాకర్‌రెడ్డి, సాయి,ప్రవీణ్, నవీన్, సాయికుమార్ ఉన్నారు

నేడు రేవంత్‌రెడ్డి రాక



నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్‌లో బుధవారం కాంగ్రెస్ బహిరంగ సభ ఏర్పా టు చేస్తున్నట్లు గజ్వేల్ కాంగ్రె స్ అభ్యర్థి తూంకుంట నర్సారెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ మధ్యాహ్నం 2 గంటలకు హౌసింగ్ బోర్డ్ స్థలంలో నిర్వహించనున్న బహిరంగ సభలో టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి మాట్లాడతారని తెలిపారు. కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకుల, ప్రజలు తరలవచ్చి బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు.

ఘనంగా మత్స్యకారు దినోత్సవం



నవతెలంగాణ-గజ్వేల్

ప్రపంచ మత్స్యకార దినోత్సవం సందర్భంగా గజ్వేల్ మండలంలోని బూరుగుపల్లి గ్రామంలో స్థానిక సర్పంచ్ ఒంటేరు విజయవర్ధన్ రెడ్డితో కలిసి మత్స్యకార జెండాను తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ ఉపాధ్యక్షులు కొట్టాల యాదగిరి ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ముదిరాజ్ సోదరులకు పెద్దపీట వేశారన్నారు. ప్రతి సంవత్సరం రూ.100 కోట్లతో ఉచితంగా చేప పిల్లలను పంపిణీ చేసిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందన్నారు. భారతదేశంలో ఎక్కడా లేని విధంగా ముదిరాజ్ సోదరులకు కేసీఆర్ అండగా ఉంటున్నారన్నారు.

బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం



నవతెలంగాణ-మర్కుక్

బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి సంక్షేమ లను వివరిస్తూ కేసీఆర్ గెలుపే లక్ష్యంగా బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్నారు. మంగళవారం మండల పరిధిలోని దామరకుంటలో ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షులు కృష్ణ యాదవ్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు ప్రతి గడపకు వెళ్లి మేనిఫెస్టో కర పత్రాలు పంచుతున్నారు. బీఆర్ఎస్ సంక్షేమ అభివృద్ధి పథకాలను ప్రజలకు వివరిస్తున్నారు. మరోసారి కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. గ్రామ సర్పంచ్ గాయత్రి బాల్ నర్సయ్య ఉపసర్పంచ్ ఆంజనేయులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పత్తిబాబు, మేర కృష్ణ, నాయకులు మహేష్, సంతోష్, రమేష్, సాయి, నర్సింలు తదితరులున్నారు.

కేసీఆర్ గెలవాలని పూజలు



నవతెలంగాణ-గజ్వేల్

సీఎం కేసీఆర్ గెలవాలని కోరుతూ పట్టణంలోని అంగడి పేట్ హనుమాన్ దేవాల య ంలో మంగళ వారం మున్సిపల్ చైర్మన్ రాజ మౌళి, మాజీ ఎమ్మెల్సీ సుధాకర్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ లక్షకు మెజారిటీతో విజయం సాధిస్తారన్నారు. ప్రతి మంగళవారం ఉదయం దాతల సహకారంతో పులిహోర పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్న హనుమాన్ భక్త బృందం, నోముల మహేందర్‌ను అభినందించారు. ఆర్యవైశ్య నాయకులు నంగునూరి సత్యనారాయణ, గోలి సంతోష్, సిద్దిపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్‌సీ సంతోష్, కైలాస ప్రభాకర్, నోముల మహేందర్, సంపత్, కొమరవెల్లి ప్రవీణ్, శ్రవణ్, వెంకటేష్, నరేష్, కైలాస ప్రశాంత్, నాగేంద్రం, సూర్య ప్రకాష్, రాజు, లక్ష్మణ్, వినయ్‌రెడ్డి పాల్గొన్నారు.

హరీశ్‌రావుకు లక్షన్నర మెజారిటీ ఖాయం



నవతెలంగాణ-నంగునూరు

బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి హరీశ్‌రావుకు లక్షన్నర మెజార్టీ ఖాయమని మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు. మంగళవారం మండలంలోని అల్కాపూర్, మైసంపల్లి గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మూడో సారి బీఆర్ఎస్ ప్రభుత్వమే అధికారంలోకి రావడం ఖాయమన్నారు. రాష్ట్రఆయిల్ ఫామ్ వెల్ఫేర్ సొసైటీ ఉపాధ్యక్షులు ఎడ్ల సోమిరెడ్డి, ఎంపీపీ జాప అరుణ, జడ్పీటీసీ తడిసిన ఉమా, సర్పంచులు పినకేశి శ్రీనివాస్ రెడ్డి, గంధమాల స్వరూప రాజెల్లయ్య, ఉపసర్పంచ్ పిల్లి స్వప్న రవీందర్, ఎంపీటీసీ శనిగరం బాబు, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు ఆనగోని లింగం గౌడ్, కోఆప్షన్ సభ్యులు ఎం.డీ.రహీం, నాయకులు రాంచంద్రారెడ్డి, బద్దిపడగ కిష్టారెడ్డి, కూతురు రాజిరెడ్డి, దువ్వ ల మల్లయ్య, రాగుల సారయ్య, మహిపాల్‌రెడ్డి, రమేష్‌గౌడ్, నిమ్మ శ్రీనివాస్ రెడ్డి, గోవిందారం రవి, రంగు రాజుగౌడ్, బూసిరెడ్డి రవీందర్‌రెడ్డి, పిల్లి శ్రీనివాస్, పిల్లి రాజు, మహిళా నాయకురాలు గుడికందుల పద్మ, రాములమ్మ పాల్గొన్నారు.

ఘనంగా విగ్రహాల ప్రతిష్ఠ మహోత్సవం



నవతెలంగాణ-సిద్దిపేట

ప్రపంచవ్యాప్తంగా ప్రప్రథమంగా త్రీడి రోబోటిక్ టెక్నాలజీతో నిర్మించిన శ్రీపాద కార్యసిద్దేశ్వర స్వామి దేవస్థానంలో విగ్రహాల ప్రతిష్ట కార్యక్రమం అత్యంత వైభవంగా ప్రారంభమైంది. దత్తక్షేత్రం వ్యవస్థాపకులు బ్రహ్మశ్రీ కృపా శ్రీపాద శర్మ దంపతులు, చర్విత మెడోస్ సీఎండీ జీడిపల్లి హరికృష్ణ దంపతులు పుణ్యాహ వాచనంతో ప్రతిష్ఠ మహోత్సవాన్ని ప్రారంభించారు. ఈ నెల 27వ తేదీ వరకు పూజా కార్యక్రమాలు కొనసాగనున్నాయి. మంగళవారం విఘ్నేశ్వరుడి పూజ, పుణ్యాహవాచనం, మాతృకాస్థాపన, అఖండ స్థాపన, యాగశాల సంస్కారం క్షేత్రపాలక, నవగ్రహ, సర్వతోభద్ర మంటపారాధనలు నిర్వహించారు. యజ్ఞకుండ సంస్కారం, అగ్ని ప్రతిష్ఠాపన, గణపతి హోమం, దీక్ష హోమాదులు నిర్వహించారు. గత క్షేత్రం వ్యవస్థాపకులు బ్రహ్మశ్రీ శ్రీపాద శర్మ చేతుల మీదుగా యంత్రములకు, విగ్రహాలకు పంచామృతాలతో జలాధివాసం చేసి మంగళ హారతులు ఇచ్చారు. దత్తాత్రేయ స్వామి, స్ఫటిక లింగం, గురుపాదుకలు, వహేరంబ గణపతి, భువనేశ్వరి అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాలు వారం రోజులపాటు కొనసాగుతున్నట్లు కృప శ్రీపాద శర్మ తెలిపారు. ఈ సందర్భంగా పలువురు భక్తులు దీక్షలు చేపట్టారు.

'దేవుడే రా కేసీఆర్ మన తెలంగాణకు' పాట రిలీజ్



నవతెలంగాణ-మర్కుక్

'దేవుడే రా కేసీఆర్ మన తెలంగాణకు' అనే పాటను అటవీ అభివృద్ధి శాఖ చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి ఆవిష్క రించారు. ఎర్రవల్లి గ్రామానికి చెందిన అడ్వకేట్ చెన్ రాజ్ పండరి నిర్మాతగా వ్యవహరిస్తూ ఈ పాటను నిర్మించారు. మంగళవారం గజ్వేల్‌లో ప్రతాపరెడ్డి చేతుల మీదుగా పాటను ఆవిష్కరించారు. గజ్వేల్ ఆత్మ కమిటీ చైర్మన్ కృష్ణారెడ్డి, సర్పంచ్ మెండి భాగ్య బిక్షపతి, ఎంపీటీసీ ధనలక్ష్మి కృష్ణ, ఎర్రవల్లి గ్రామ బీఆర్ఎస్ అధ్యక్షులు జి .వెంకటరెడ్డి, నిర్మాత చెన్ రాజ్ పాండు, రచనగానం చల్లోజు సత్యనారాయణరెడ్డి, సంఘం అధ్యక్షులు నరేష్ రెడ్డి తదితరులున్నారు.

యువతకు సముచిత స్థానం

- మంత్రి హరీశ్‌రావు



.నవతెలంగాణ-గజ్వేల్

యువతకు సముచిత స్థానం కల్పిస్తామని రాష్ట్ర మంత్రి హరీశ్‌రావు అన్నారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ నేతి చిన్న రాజమౌళి, సిద్దిపేట జిల్లా బీఆర్ఎస్ యూత్ నేత నేతి చిన్న సంతోష్‌కుమార్ ఆధ్వర్యంలో మంగళవారం సిద్దిపేట జిల్లా కాంగ్రెస్, ఎన్ఎస్ఐ నాయకులు సమీర్ మంత్రి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. నియోజకవర్గంలో యువత కు మంచి భవిష్యత్తు ఉందన్నారు. ప్రస్తుతం ఎన్నికల్లో సీఎం కేసీఆర్ గెలుపుకు యువత కృషి చేయాలన్నారు. మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, జిల్లా యూత్ విభాగం నాయకులు నేతిచిన్న సంతోష్ కుమార్, కౌన్సిలర్ షాహినా సమీర్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం



నవతెలంగాణ-దుబ్బాక

పురపాలిక పరిధిలోని లచ్చపేట 10వ వార్డులో మెదక్ ఎంపీ, బీఆర్ఎస్ దుబ్బాక ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త ప్రభాకరెడ్డికి మద్దతుగా మంగళవారం బీఆర్ఎస్ మున్సిపల్ ఉపాధ్యక్షులు సిద్దిరటోయిన శ్రీనివాస్ యాదవ్, బడుగు రాజు ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కేసీఆర్ సర్కార్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, 10 ఏళ్లలో లచ్చపేటలో జరిగిన అభివృద్ధిని వివరిస్తూ కొత్త ప్రభాకర్ రెడ్డికి ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. బీఆర్ఎస్ పదో వార్డు అధ్యక్షులు బందారం రాంప్రసాద్ గౌడ్, జహంగీర్, రాజేష్, మణెమ్మ కైసర్, శ్రీనివాస్ పలువురున్నారు.

కాంగ్రెస్‌తోనే పేదలకు మేలు



నవతెలంగాణ-మర్కుక్

కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనే పేదలకు మేలు జరుగుతుందని, ఇందిరమ్మ రాజ్యం రావాలంటే కాంగ్రెస్ అభ్యర్థి తూంకుంట నర్సారెడ్డిని గెలిపించాలని, చేతి గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని పాముల పార్తి సర్పంచ్ తిర్మల్‌రెడ్డి కోరారు. మంగళవారం మండల పరిధిలోని గంగాపూర్, యూసుఫ్ ఖాన్‌పల్లి తదితర గ్రామాల్లో ఎన్నిక ల ప్రచారం నిర్వహించారు. అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీ పథకాలు అమలు చేసి తీరుతామ న్నారు. మండల నాయకులు బిక్షపతి, బీర్ బాల్‌సింగ్, నర్సింలు, క్రాంతి తదితరులున్నారు.

ముదిరాజ్ ఫంక్షన్ హాల్ సిద్ధం

నవతెలంగాణ-సిద్దిపేటఅర్బన్



సిద్దిపేట అర్బన్ మండలం పొన్నాల సమీపంలోని టీహెచ్ఆర్ నగర్‌లో నిర్మించిన ముదిరాజ్ కన్వెన్షన్ ఏసీ ఫంక్షన్ హాల్ అన్ని సౌకర్యాలతో ప్రజలకు కిరాయికి ఇవ్వడానికి సిద్ధంగా ఉందని ఫంక్షన్‌హాల్ నిర్వహణ కమిటీ అధ్యక్షులు తుపాకుల బాల్‌రంగం తెలిపారు. మంగళవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఎక్కడా లేని విధంగా ముదిరాజులకు సబ్సిడీపై 50 శాతం తగ్గింపుతో కేవలం రూ.35 వేలకే శుభకార్యాలకు ఫంక్షన్ హాల్ కిరాయి ఇస్తున్నామన్నారు. అధ్యక్షులు బాల్ రంగం, ప్రధాన కార్యదర్శి మేడికాయల వెంకటేశం, కార్యదర్శి ధర్మ ముదిరాజ్, క్యాషియ ర్ పిల్లి నారాయణ, సభ్యులు సిద్ది రాములు, సంతోష్ కుమార్, ఏదుల నర్సింలు, వెంకన్న పాల్గొన్నారు.

ప్రగతికి ప్రతీకగా బొల్లారం

- కేసీఆర్ నాయకత్వంతోనే సాధ్యం
- మరింత అభివృద్ధి జరగాలంటే కారు గుర్తుకే ఓటేయాలి
- బొల్లారం రోడ్ షోలో ఎమ్మెల్యే జీఎంఆర్

నవతెలంగాణ-ఐడిఏబొల్లారం

అభివృద్ధికి ఆమడ దూరంలో నిలిచిన బొల్లారం మున్సిపాల్టీని సీఎం కేసీఆర్ నాయకత్వంలో దశాబ్ది కాలంలో ప్రగతికి ప్రతీకగా తీర్చిదిద్దామని.. భవిష్యత్తులోనూ మరింత అభివృద్ధి, సంక్షేమం కొనసాగాలంటే ఈ ఎన్నికల్లో కారు గుర్తుకే ఓటేయాలని పటాన్చెరు శాసనసభ్యులు, బీఆర్ఎస్ అభ్యర్థి గూడెం మహిపాల్ రెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. బొల్లారం మున్సిపల్ పరిధిలో మంగళవారం నిర్వహించిన బీఆర్ఎస్ ఎన్నికల ప్రచార రోడ్ షోలో ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ పరిధిలోని వివిధ కాలనీల్లో నిర్వహించిన రోడ్ షోకు ప్రజల నుంచి అనూహ్య స్పందన లభించింది. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కార్మికులు, పేద, మధ్యతరగతి ప్రజలు ఎక్కువగా నివసించే బొల్లారం మున్సిపాల్టీలో మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేస్తున్నామన్నారు. ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడంతోపాటు అభివృద్ధిలో భాగస్వాములను చేస్తున్నామన్నారు. దశాబ్దాలకాలంగా అపరిష్కృతంగా ఉన్న ఇంటింటికి రక్షిత మంచినీటి సమస్యను పరిష్కరించామన్నారు. అర చేతిలో వైకుంఠం చూపించే కాంగ్రెస్ పార్టీని ప్రజలు విశ్వసించవద్దన్నారు. 11సార్లు నమ్మి అధికారం అప్పగిస్తే వాళ్ల చేసిందేమీ లేదన్నారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయన్నారు. కాబట్టి భవిష్యత్తులోనూ మరింత అభివృద్ధి కొనసాగాలంటే కారు గుర్తుపై ఓటు వేసి బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలన్నారు.



బీఆర్ఎస్‌లోకి కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్

బొల్లారం మున్సిపల్ పరిధిలోని కాంగ్రెస్ పార్టీ వార్డు సభ్యురాలు పుల్లగూర్ల సంతోష లక్ష్మారెడ్డి తమ అనుచరులతో కలిసి ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఇకపై బొల్లారం మున్సిపల్ పరిధిలో బీఆర్ఎస్‌కు ఎదురులేదని ఎమ్మెల్యే అన్నారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ కొలన్ రోజాబాల్ రెడ్డి, సీనియర్ నాయకులు చంద్రారెడ్డి, మున్సిపల్ అధ్యక్షులు హనుమంత్ రెడ్డి, ఆయా వార్డుల కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

కొనసాగుతున్న చెరకు రైతుల ఆందోళన

నవతెలంగాణ-జహీరాబాద్

మండలంలోని కొత్తూరు(బి) గ్రామ పరిధిలో గల ట్రైడెంట్ యాజమాన్యం బకాయి డబ్బులు చెల్లించాలని డిమాండ్ చేస్తే బాధిత రైతులు చేస్తున్న ఉద్యమం కొనసాగుతూనే ఉన్నది. కాగా మంగళవారం అధికార పార్టీకి చెందిన నాయకులు అధికారులు, రైతులతో చర్చలు జరుపుతారన్న పుకార్లు షికారు చేశాయి. కానీ అక్కడికి ఎవరు కూడా వెళ్లి చర్చలు జరిపిన దాఖలాలు లేవు. దాంతో రైతుల ఉద్యమం మరింత ఉగ్రరూపం దాలుస్తున్నది. రేపు(గురువారం) ముఖ్యమంత్రి కేసీఆర్



బహిరంగ సభ జహీరాబాద్‌లో ఉన్నందున.. ఆరోజు రైతుల సమస్యలను పరిష్కరించకపోతే జహీరాబాద్ బంద్ పిలుపునిచ్చిన చెరకు రైతులు ఏ విధంగా స్పందిస్తారో వేచి చూడాలి.

రైతులకు చంద్రశేఖర్ మద్దతు..

చెరకు రైతుల ధర్నాకు మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ జహీరాబాద్ అభ్యర్థి డాక్టర్ ఏ.చంద్రశేఖర్ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతూ.. జహీరాబాద్‌లో షుగర్ ఫ్యాక్టరీని పున:ప్రారంభించాలన్నారు. రూ.9 కోట్ల బకాయి డబ్బులను వెంటనే చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతు నాయకులు ఢిల్లీ వసంత్, కొండల్ రెడ్డి, నరసింహారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు రాములు యాదవ్, జగన్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ అంటేనే క్రమశిక్షణకు నిదర్శనం

నవతెలంగాణ-జోగిపేట



బీఆర్ఎస్ పార్టీ అంటేనే క్రమశిక్షణకు నిదర్శనమని ఆ పార్టీ అందోల్ ఎమ్మెల్యే అభ్యర్థి చంటి క్రాంతి కిరణ్ అన్నారు. కొంతకాలంగా ఎమ్మెల్యేకు దూరంగా ఉంటున్న ఆందోల్ జెడ్పీటీసీ కదిరాబాద్ రమేష్ మంగళవారం పార్టీ సీనియర్ నాయకులు జైపాల్ రెడ్డి, నారాయణ, లింగాగౌడ్‌లతో కలిసి ఎమ్మెల్యే స్వగృహానికి వెళ్లి కలిశారు. ఈ సందర్భంగా చంటి క్రాంతి కిరణ్ మాట్లాడుతూ.. ఎమ్మెల్యే టికెట్ ఆశించిన జెడ్పీటీసీ రమేష్.. పార్టీ నిర్ణయానికి కట్టుబడి ఉన్నాడని అభినందించారు. బేధాభిప్రాయాలు పక్కన పెట్టి పార్టీ గెలుపు కోసం రావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నానన్నారు. కాగా క్రాంతి కిరణ్‌కు జెడ్పీటీసీ సంపూర్ణ సంఘీభావం ప్రకటించారు. అందోల్‌లో అందరం కష్టపడి పనిచేసి సీఎం కేసీఆర్ తమపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని పిలుపునిచ్చారు. మున్ముందు రమేష్ సీనియరిటికీ తగ్గట్టుగా పార్టీలో స్థానం ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా జెడ్పిటిసి రమేష్ మాట్లాడుతూ.. అందోల్ లో బీఆర్ఎస్ అభ్యర్థి క్రాంతి కిరణ్ గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

అందరూ హస్తం గుర్తుకే ఓటేయాలి..



నవతెలంగాణ-న్యాల్‌కల్

అభివృద్ధి జరగాలంటే అందరూ హస్తం గుర్తుకే ఓటేయాలని జహీరాబాద్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చంద్రశేఖర్ అన్నారు. మండలంలోని రేజింతల్, మిర్జాపూర్ (బి), మెటల్ కుంట, బసంతపూర్, ముంగి, టేకుర్, హద్నూర్‌తోపాటు పలు గ్రామాల్లో మంగళవారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కొత్తూరు (బి) చెరకు ఫ్యాక్టరీ నడవకుండా మూత వేసేందుకు ప్రభుత్వం కుట్ర చేస్తున్నద న్నారు. జహీరాబాద్లో 37 ఉర్దూ మీడియం పాఠశాలలు మూతపడ్డా యన్నారు. మిర్జాపూర్(బి) గ్రామంలో ఓయూ పీజీ కాలేజీ తొలగింపునకు కుట్ర జరుగుతున్నదని మండిపడ్డారు. కాగా సబ్బండ వర్గాలకు మేలు జరగాలంటే అది కేవలం కాంగ్రెస్‌తోనే సాధ్యమన్నారు. కాబట్టి అందరూ చేయి గుర్తుకు ఓటేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

కాగా మిర్జాపూర్(బి) పీజీ కాలేజ్ తొలగింపునకు సంబంధించి పలువురు విద్యార్థులు ఆయనకు వినతిపత్రం అందజేశారు. కాగా కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే ఆ సమ్యలను పరిష్కరిస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ ప్రచారంలో కాంగ్రెస్ మండలాధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, కోతపల్లి భాస్కర్ రెడ్డి, నల్లవల్లి శ్రీనివాస్ రెడ్డి, మెటల్ కుంట తిరుపతి రెడ్డి, విలాస్ రెడ్డి, సిద్ధి లింగయ్య స్వామి, జగనాథ్ రెడ్డి, అశోక్, సామేల్, టేకుర్ నగేష్, యువ నాయకులు బసవరాజ్, రంజిత్, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.



బీఎస్పీలోకి చేరికలు

నవతెలంగాణ-పటాన్‌చెరు

బీఆర్ఎస్ పార్టీకి చెందిన కిష్టారెడ్డిపేట మాజీ సర్పంచ్ దొంతి రాములు కుమారుడు దొంతి పెంటేష్, కార్యకర్తలు మంగళవారం బీఎస్పీ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ సమక్షంలో బీఎస్పీలో చేరారు. మండలంలోని చిట్కుల్‌లో జరిగిన కార్యక్రమంలో నీలం మధు కండువా కప్పి వారిని పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పటాన్‌చెరు నియోజకవర్గంలో నీలం మధు గెలుపు ఖాయం అని.. ప్రజలు ఏనుగు గుర్తుకి ఓటు వేసి గెలిపించేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. పార్టీలో చేరిన వారిలో భాస్కర్,శ్రీకాంత్,పవన్, నర్సింగ్, సాయి,రాజు, శివ ప్రవీణ్, సుధాకర్, సూరి, సాయిరామ్,మహేష్‌తదితరులు ఉన్నారు.

వన భోజనాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే



నవతెలంగాణ-రామచంద్రాపురం

కార్తీకమాసాన్ని పురస్కరించుకొని రామచంద్రాపురం బ్రాహ్మణ సంక్షేమ సంఘం, విశ్వకర్మ సంఘం ఆధ్వ ర్యంలో ఏర్పాటుచేసిన వన భోజనాల కార్యక్రమాల్లో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్తీక సమాధారన పూజల్లో పాల్గొన్నారు. భగవంతుడి కృపతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో ఆయా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

ప్రచారంలో దూసుకుపోతున్న ఎమ్మెల్యే సతీమణి



నవతెలంగాణ-వట్‌పల్లి

బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి క్రాంతి కిరణ్ తరఫున ఆయన సతీమణి పద్మ ప్రచారంలో తనదైన శైలిలో దూసుకుపోతున్నారు. మండలంలోని పాలడగు గ్రామంలో బీఆర్ఎస్ కార్యకర్తలతో కలిసి మంగళవారం ఇంటింటి ప్రచారం చేపట్టారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం కారు గుర్తుకు ఓటేసి.. క్రాంతి కిరణ్‌ను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.ఆమె వెంట బీఆర్ఎస్ నాయకులు తదితరులు ఉన్నారు.

పది నిమిషాల్లోనే సర్వసభ్య సమావేశం ముగింపు



నవతెలంగాణ-వట్‌పల్లి

మూడు నెలలకొకసారి నిర్వహించే మండల సర్వసభ్య సమావేశాన్ని మంగళవారం నిర్వహించగా.. ప్రారంభించిన పది నిమిషాల్లోనే పూర్తి చేశారు. ఎంపీపీ పత్రి కృష్ణవేణి అధ్యక్షతన ఎంపీడీవో జగదీశ్వర్ ఈ సమావేశాన్ని ప్రారంభించారు. ఉదయం 11:30కు ప్రారంభం కావాల్సిన సమావేశం 12 దాటినా అధికారులు పూర్తిస్థాయిలో హాజరు కాకపోవడంతో ఆలస్యంగా ప్రారంభం అయింది. ఎన్నికల ప్రచారం జోరుగా నడుస్తుండడంతో ప్రజా ప్రతినిధులు కూడా ఇలా వచ్చి.. అలా వెళ్లిపోయారు. అధికారులు సైతం ఎన్నికల పనుల్లో బిజీ బిజీగా ఉండడ ంతో సమావేశం పేరుకు మాత్రమే పెట్టినట్టైంది. కాగా పది నిమిషాల్లోనే మండల సర్వసభ్య సమావేశాన్ని ముగించడంపై పెద్ద ఎత్తున విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జగదీశ్వర్, ఎంపీపీ పత్రి కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిన బీజేపీ సీనియర్ నాయకులు



నవతెలంగాణ-రామచంద్రాపురం

రామచంద్రపురం డివిజన్ పరిధిలోని బీజేపీ సీనియర్ నాయకులు కుమ్మరి రాజు, జనార్ధన్, యాది రెడ్డి, తిరుపతి, తదితరులు బిఆర్ఎస్ పార్టీ పటాన్చెరు అభ్యర్థి, స్థానిక శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి సమక్షంలో మంగళవారం బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ పుష్ప నగేష్, మాజీ కార్పొరేటర్ అంజయ్య, సర్కిల్ అధ్యక్షులు పరమేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఐలేష్, తదితరులు పాల్గొన్నారు.

జోగిపేటలో బీఆర్ఎస్, కాంగ్రెస్‌ల ప్రచార జోరు..





నవతెలంగాణ-జోగిపేట

జోగిపేట పట్టణంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు మంగళవారం ప్రచార జోరు పెంచారు. బీఆర్ఎస్ ఆధ్వ ర్యంలో 4,5,6 వార్డుల్లో నాయకులు తిరుగుతూ ఎమ్మెల్యే అభ్యర్థి చంటి క్రాంతి కిరణ్ కు మద్దతుగా ప్రచారం చేశారు. కారు గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను కోరారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో 3, 20 వార్డుల్లో ఇంటింటికి తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి దామోదర రాజనర్సింహ అభ్యర్థికి మద్దతుగా ప్రచారం చేశారు. చేతి గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల పట్టణ నాయకులు పాల్గొన్నారు.

ఆశీర్వాద సభను విజయవంతం చేయాలి



నవతెలంగాణ-న్యాల్‌కల్

జహీరాబాద్‌లో రేపు(గురువారం) జరిగే సీఎం కేసీఆర్ ఎన్నికల ప్రజా ఆశీర్వాద సభకు న్యాల్‌కల్ మండలంలోని అన్ని గ్రామాల నుంచి పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని బీఆర్ఎస్ మండలాధ్యక్షులు రవీందర్, నాయకులు భాస్కర్, వైస్ ఎంపీపీ గౌసొద్దిన్, ముంగి నరసింహారెడ్డి, రాజేందర్ రెడ్డి పిలుపునిచ్చారు. కార్యకర్తలు, నాయకులు వేలాదిగా తరలిరావాలన్నారు.

చింతా ప్రభాకర్‌కు ప్రజల బ్రహ్మరథం

ఎన్నికల ప్రచారంలో ఆయనకు అడగడునా ఘన స్వాగతాలు



నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చింతా ప్రభాకర్‌కు ఎన్నికల ప్రచారంలో ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. పూలమాలలు, మంగళహారతులతో ఘన స్వాగతం పలుకుతున్నారు. సంగారెడ్డి పట్టణంలోని పలు వార్డుల్లో చింతా ప్రభాకర్ మంగళవారం ప్రచారం నిర్వహించారు. మంగళహారతులతో, గజమాలతో, డప్పు చప్పుల మధ్య, పూల వర్షంతో వార్డు సభ్యులు ఆయనకు ఘన స్వాగతం పలుకారు. ఈ సందర్భంగా చింత ప్రభాకర్ మాట్లాడుతూ.. ప్రజలు ఓటు వేసే విషయంలో ఆలోచించి వేయాలని సూచించారు. అందుబాటులో ఉండే నాయకుడికి ఓటు వేసి గెలిపించి తమ వార్డులను మరింత అభివృద్ధి చేసుకోవాలని వివరించారు. గత ఎన్నికల్లో ఓడినప్పటికీ.. ఐదేండ్లుగా ప్రజల మధ్యలో ఉంటూ.. ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేశానన్నారు. కాబట్టి ఈసారి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపిస్తే సేవకుడిగా పనిచేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో సీడీసీ చైర్మెన్ కాసాలా బుచ్చిరెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ బొంగుల విజయలక్ష్మి రవి , పట్టణ అధ్యక్షులు ఆర్ వెంకటేశ్వర్లు, వార్డు కౌన్సిలర్లు సోహెల్ అలీ , నక్క మంజులత నాగరాజ్ గౌడ్, పవన్ నాయక్, నాయకులు బొంగుల రవి, నర్సింగ్ రావు, బీరయ్య యాదవ్, డాక్టర్ శ్రీహరి, వివిధ వార్డుల కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి ఓటు వేయండి



నవతెలంగాణ-ఝరాసంగం

సమైక్య రాష్ట్రంలో ఉన్న పాలనకు, స్వరాష్ట్ర ఏర్పాటు తర్వాత ఉన్న పాలనను బేరీజు వేసుకొని అభివృద్ధిని చూసి ఓటు వేయాలని జహీరాబాద్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోనింటి మాణిక్‌రావు అన్నారు. ప్రజా ఆశీర్వాద సభలో భాగంగా మండల పరిధిలోని సిద్దాపూర్, వనంపల్లి, చిలేపల్లి తండా, ఎల్గోయి గ్రామాల్లో సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎల్గోయి గ్రామంలో ఆయనకు భాజా భజంత్రీ, గజమాలతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం వీధుల్లో రోడ్ షో నిర్వహించారు. రాత్రి 10 గంటల వరకు ప్రచారం కొనసాగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్వరాష్ట్ర ఏర్పాటు తర్వాత రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందిందని.. నీటి కష్టాలు, విద్యుత్ కోతలు లేకుండా దేశంలోనే నెంబర్ వన్‌గా నిలిచిందన్నారు. కాంగ్రెస్ చెప్పే 6 గ్యారెంటీలు ఢిల్లీ నుంచి రావాలని, అదే బీఆర్ఎస్ ఇచ్చే సంక్షేమ పథకాలు మన రాష్ట్రం నుండే అందుతాయి. కాబట్టి ఆలోచించి మరో మారు కారు గుర్తుకే ఓటు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ వై నరోత్తం, సీడీసీ చైర్మెన్ ఉమాకాంత్ పాటిల్, మండల అధ్యక్షులు వెంకటేశం, నాయకులు సుభాష్ రావు,ఓం ప్రకాష్ పాటిల్, చిన్న సంగయ్య, నరేష్, అజీజ్, ఆఫీజ్, రమేశ్, నారాయణ, సిద్దన్న, శివన్న, క్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌కే మరోమారు పట్టం కట్టాలి



నవతెలంగాణ-కల్హేర్

ప్రజా సంక్షేమం కోసం పాటుపడే బీఆర్ఎస్ ప్రభుత్వానికే మరోసారి పట్టం కట్టాలని ఎమ్మెల్యే మహా రెడ్డి భూపాల్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే మహా రెడ్డి విజయ్‌పాల్ రెడ్డి అన్నారు. సిర్గాపూర్ మండలంలోని వాసర్‌తో పాటు పలు గ్రామాల్లో మంగళవారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే విజయ్ పాల్‌రెడ్డి మాట్లాడుతూ.. కార్యకర్తలు క్షేత్రస్థాయిలో సమిష్టిగా పనిచేసి భూపాల్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకోవాలన్నారు. ఇంటింటి పార్టీ సంక్షేమ పథకాలను వివరిం చాలన్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గత పాలకుల చేతుల్లో అన్ని రంగాల్లో వెనుకబాటుకు గురైన నారాయణఖేడ్‌ను తాను ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత ఎంతో అభివృద్ధి చేశానన్నారు. కాబట్టి మరోమారు ఆశీర్వదిస్తే మరింత అభివృద్ధి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జార మహిపాల్ రెడ్డి, జెడ్పీటీసీ రాఘవ రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షులు సంజీవ్‌రావు పాటిల్, వైస్ ఎంపీపీ మాధవ రావు పాటిల్,పార్టీ గ్రామాధ్యక్షులు దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

సేవ చేసే నాయకుడిని ఎన్నుకోండి

నవతెలంగాణ-పటాన్‌చెరు

నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేసే నాయకుడిని ఎన్నుకోవాలని నీలం మధు ముదిరాజ్ సతీమణి కవిత ఓటర్లను అభ్యర్థించారు. పటాన్‌చెరు పట్టణంలోని ఎంజీ రోడ్, ముదిరాజ్ బస్తీ, కుమ్మరి బస్తీ, గోనెమ్మ బస్తీ, సాయిరాం కాలనీ, చైతన్యనగర్, గొల్ల బస్తీ, ఓల్డ్ మార్కెట్, శాంతి నగర్, శ్రీరామ్ నాగర్ కాలనీలలో బీఎస్పీ అభ్యర్థి, నీలం మధుముదిరాజ్ తరుపున ఆమె విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సమస్యలను కిందస్థాయి నుంచి చూసిన వ్యక్తి అని ఆయన ప్రజల కష్టసుఖాలను తెలుసుకుని సమస్యలకు పరిష్కారం చూపుతారని తెలిపారు. కాబట్టి ఏనుగు గుర్తుకు ఓటేసి నీలం మధు ముదిరాజ్‌ను గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు,ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

బొల్లారంలో బీఆర్ఎస్ శ్రేణుల భారీ ర్యాలీ



నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

ఇటీవలే బీఆర్ఎస్‌లో చేరిన కేజేఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి తన అనుచరులతో కలిసి మంగళవారం బొల్లారంలో భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించారు. కేజేఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి కార్యాలయం నుంచి భారీ ఊరేగింపుగా బయలు దేరారు. పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డిని గెలిపించాలని.. బీఆర్ఎస్‌కు ఓటు వేయాలని నినాదాలు చేస్తూ ప్రచార ర్యాలీ నిర్వహించారు. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ భారీ మెజారీటీతో విజయం సాధించడం తథ్యం అని ధీమా వ్యక్తం చేశారు.



మల్లికార్జున్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి

నవతెలంగాణ-రామచంద్రాపురం

ప్రజా సమస్యలపై నిత్యం పోరాడే సీపీఐ(ఎం) అభ్యర్థి ఎమ్మెల్యే అభ్యర్థి మల్లికార్జున్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సాయిలు పిలుపునిచ్చారు. రామచంద్రా పురంలోని కాకతీ యనగర్, మయూరి నగర్, వినాయక్‌నగర్ కాలనీల్లో మంగళవారం విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సాయిలు మాట్లాడుతూ.. పటాన్చెరు పారిశ్రామిక ప్రాంతంలో లక్షలాది మంది కార్మికులు పేద ప్రజలు అనేక సమస్యలతో బాధపడుతున్నా రన్నారు. ఆ సమస్యలు పరిష్కారం కావాలంటే ఎర్రజెండా అధికారంలోకి రావాలన్నారు. కాబట్టి మల్లికార్జున్ భారీ మెజార్టీతో గెలిపించి.. ప్రజా గొంతుకను అసెంబ్లీకి పంపించాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు అశోక్, అనంత రావు, బాబురావు, శ్రీనివాస్ రెడ్డి, అర్జున్, శ్రీనివాస్,వసంతరావు, మైపాల్ తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

నవతెలంగాణ-జోగిపేట

అందోల్‌లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి దామోదర రాజనర్సింహ గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పరిచేయాలని ఆక్సానిపల్లి పీఏసీఎస్ చైర్మెన్ నరేందర్ రెడ్డి, డాకూర్ సర్పంచ్ కలాలి పూజ రమేష్ గౌడ్‌లు అన్నారు. గ్రామ కాంగ్రెస్ పార్టీ సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రజలను చైతన్యవంతులను చేయాలన్నారు. 10 ఏండ్లలో కేసీఆర్ ప్రభుత్వం పేద ప్రజలను పట్టించుకోలేదన్నారు. కాంగ్రెస్ హయాంలోనే పేద ప్రజల సంక్షేమం కొనసాగిందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ పథకాలను ప్రజలకు వివరించి ఓట్లు వేయించాలన్నారు.ఈ సమావేశంలో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మధుసూదన్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు శ్రీనివాస్‌రెడ్డి, ఎంపిటిసి ప్రమీల, ఉప సర్పంచ్ అజయ్, నాయకులు సంజీవ య్య, శేఖర్ రెడ్డి, సుగ్రీవులు, మల్లేశం, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా ఆశీర్వాద సభకు భారీగా తరలి వెళ్లాలి

నవతెలంగాణ-కోహిర్

జహీరాబాద్‌లో రేపు(గురువారం) జరగనున్న ప్రజా ఆశీర్వాద సభకు సీఎం కేసీఆర్ వస్తున్నారని.. కాబట్టి పార్టీ మండల కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలిరావాలని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కే.నర్సింలు పిలుపునిచ్చారు. మంగళవారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. మండలంలోని ప్రతీ గ్రామం నుంచి తరలి వెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణారెడ్డి ప్రాథమిక వ్యవసాయ సొసైటీ చైర్మెన్, స్రవంతి అరవింద్ రెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, సుభాష్‌రెడ్డి మాజీ సర్పంచ్ సర్పంచ్ ఎస్ కేజావీద్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటి ప్రచారంలో కాంగ్రెస్ శ్రేణులు



నవతెలంగాణ-నిజాంపేట

మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మంగళవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మెదక్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి మైనంపల్లి రోహిత్ రావును గెలిపించాలని ప్రజలను కోరుతున్నారు. ప్రతిరోజు ప్రతి గ్రామంలో ఇంటింటా ప్రచారాన్ని కార్యకర్తలు ముమ్మరం చేస్తున్నారు. ఓటర్‌లకు అవగాహన కల్పిస్తూ కాంగ్రెస్ ఆరు గ్యారంటీలను వివరించారు. కేసీఆర్ ప్రభుత్వం నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి కల్పించలేదని, లక్ష రుణమాఫీ జరగలేదన్నారు. ఎక్కడ చూసినా కాంగ్రెస్ పవనాలు వీస్తున్నాయని, రోహిత్ రావును 50 వేల మెజార్టీతో గెలిపించుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పంజా మహేందర్, వెల్దుర్తి వెంకటేష్ గౌడ్, నసీరుద్దీన్, మహేష్ గౌడ్, ధనుంజయ, శ్రీనివాస్, ఎల్లం, కుమార్ తదితరులు పాల్గొన్నారు

మండలంలో అభివృద్ధి జరగలేదు



నవతెలంగాణ-నార్సింగి

మండలంలో బీఆర్ఎస్ హయాంలో అభివృద్ధి జరగలేదని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆకుల శ్రీనివాస్ గౌడ్ ఆరోపించారు. మంగళవారం ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. అనంతరం మండల ఎన్నికల కోఆర్డినేటర్ బాలరాజు గౌడ్, ఎస్సి సెల్ అధ్యక్షుడు గోవర్ధన్, డీసీసీ నాయకుడు యాదగిరి యాదవ్‌లతో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడారు. మండలంలో కనీస అభివృద్ధి జరగ లేదన్నారు. డబుల్ బెడ్రూమ్ శిలా ఫలకం వేసి నిధులు మంజూరు చేశామని చెప్పి ఇంతవరకు పనులు మొదలు కాలేదన్నారు. మండల ప్రజలను ఓటు అడిగే హక్కు హరీష్ రావుకు లేదన్నారు. కాంగ్రెస్‌కు ఓటు వేసి పార్టీ అభ్యర్థులను గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల మైనార్టీ అధ్యక్షుడు రఫీఖ్, మండల బీసీ సెల్ అధ్యక్షుడు రాజేశ్ గౌడ్, మండల కో ఆర్డినేటర్ అధ్యక్షుడు శ్రీధర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు స్వామి, ఫిషర్మన్ అధ్యక్షుడు సుధాకర్, జహీర్, శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

దుబ్బాకలో చెరుకు గెలుపు ఖాయం

నవతెలంగాణ-దుబ్బాక



అసెంబ్లీ ఎన్నికల్లో దుబ్బాకలో కాంగ్రెస్ అభ్యర్థి చెరుకు శ్రీనివాస్‌రెడ్డి గెలుపు ఖాయమని ఆ పార్టీ సీనియర్ నాయకులు భాస మధు, కర్ణపల్లి రమేశ్ గౌడ్ అన్నారు. మంగళవారం దుబ్బాక పురపాలక పరిధిలోని ధర్మాజీపేట 6, 7, 8, 9 వార్డుల్లో కాంగ్రెస్ ఆరు హామీల మేనిఫెస్టోను వివరిస్తూ ఇంటింటికి కరపత్రాలను పంచిపెట్టారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ముత్యంరెడ్డి పాలన రావాలంటే చెరుకు శ్రీనివాస్ రెడ్డికి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు.

చెరుకు శ్రీనివాస్‌రెడ్డి ప్రచారం

నవతెలంగాణ-తొగుట



ఆరు గ్యారంటీలకు ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోందని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చెరుకు శ్రీనివాస్‌రెడ్డి సతీమణి అర్పితరెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని వెంకట్రావుపేటలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఓలపు సత్యనారాయణ బీఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నికలు దగ్గర పడుతున్న వేల అధికార పార్టీని నేతలు ఒక్కొక్క రుగా వీడుతున్నారన్నారు. కాంగ్రెస్ ప్రకటించిన 6 గ్యారంటీలకు ప్రజల నుంచి విశేష స్పందన వస్తుందన్నారు. బీఆర్ఎస్ ఆవిర్భావం నుంచి పార్టీ కోసం కష్టపడి పని చేసిన వలపు సత్యనారాయణ ఆ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చెరుకు శ్రీనివాస్ రెడ్డి సతీమణి అర్పిత రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారన్నారు. అందరూ సమిష్టి కృషితో శ్రీనివాస్ రెడ్డిని గెలుపుకు తోడ్పడాలన్నారు.

తహసీల్దార్ కార్యాలయంలో చెత్తపై నిర్లక్ష్యం

నవతెలంగాణ-నంగునూరు



నంగునూరు తహసీల్దార్ కార్యాలయంలో చెత్తను ఎక్కడ పడితే అక్కడ నిర్లక్ష్యంగా పడవేయడంపై సర్వత్రా విమర్శలకు తావిస్తోంది. మంగళవారం మధ్యాహ్నం కార్యాలయంలో సిబ్బంది భోజనం చేసిన పేపర్ ప్లేట్లను మేడ పైనుంచి చెత్తను కిందకు నిర్లక్ష్యంగా విసిరేసారు. రద్దీ ఎక్కువగా ఉండే ప్రాంతం కావడంతో ఈ దృశ్యాన్ని అక్కడే ఉన్న ఓ వ్యక్తి వీడియో తీసి సోషల్ మీడియాలో పెట్టడంతో అధికారుల తీరుపై పలువురు అసహనం వ్యక్తం చేస్తున్నారు. చెత్తను బయట వేయకూడదని అధికారులు ప్రజల్లో అవగాహన కల్పించాల్సింది పోయి... అధికారులే వారి కార్యాలయాల్లో చెత్తను నిర్లక్ష్యంగా పడవేయడం ఏంటని పేర్కొంటున్నారు. ప్రతి రోజు గ్రామపంచాయతీ చెత్త బండి(ట్రాక్టర్) వస్తున్నప్పటికీ చెత్తను ఇలా పారపోయడం ఏంటని ముచ్చటించుకుంటున్నారు. ఈ విషయముపై తహసీల్దార్‌ను వివరణ కోరగా తాను ఎన్నికల విధుల్లో ఉన్నానని సమాధానం ఇచ్చారు.

భర్త విజయం కోసం భార్య ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-వెల్దుర్తి

రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి ఆవుల రాజిరెడ్డి విజయం కోసం ఆయన భార్య శైలజ మంగళవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మాజీ మండలాధ్యక్షుడు నరసింహారెడ్డి, తలారి మల్లేష్ నరేందర్ రెడ్డిలతో కలిసి మంగళవారం కుకునూర్ బస్వాపూర్ ఆరెగూడెం శెట్టిపల్లి తదితర గ్రామాల్లో ఇంటింట ప్రచార నిర్వహించారు. ఈ సందర్భంగా ఓటర్లతో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ పథకాలను తప్పకుండా నెరవేరుస్తుందని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ తలకు మించిన హామీలను ఇచ్చి ఏ ఒక్కటి కూడా పూర్తిగా నెరవేర్చిన దాఖలాలు లేవన్నారు. యువతకు ఉద్యోగాలు ఇవ్వక గొర్లు బర్లు అంటూ కుల సంఘాలను మభ్యపెడుతూ మోసం చేశారు తప్ప ఉద్యోగాలు ఇచ్చిన పాపాన పోలేదన్నారు. జిల్లాకు వేయి పడకల ఆసుపత్రి నియోజకవర్గానికి 100 పడకల ఆసుపత్రి అన్నారు. ఆస్పత్రి కట్టారు కానీ డాక్టర్లను నియమించలేదన్నారు. కమిషన్ల కోసమే భవనాలు కట్టారే తప్ప ప్రజల కోసం



కాదన్నారు. ఇప్పటికైనా బీఆర్ఎస్ చేసిన మోసం తెలుసుకొని కాంగ్రెస్‌కు ఓటు వేసి గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు మహేష్ రెడ్డి అన్వేష్ పోతిరెడ్డి శ్రీనివాస్ మరి కొంత మంది నాయకులు కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

రేపు దుబ్బాకకు రేవంత్‌రెడ్డి రాక

నవ తెలంగాణ -దుబ్బాక



ఈనెల 23న దుబ్బాకలో జరగబోయే 'కాంగ్రెస్ విజయభేరి' భారీ బహిరంగ సభకు టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరవుతున్నట్లు కాంగ్రెస్ దుబ్బాక ఎమ్మెల్యే అభ్యర్థి చెరుకు శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. దుబ్బాక పురపాలిక కేంద్రంలోని మల్లాయిపల్లి వెళ్లే రోడ్డులోని ఖాళీ స్థలాన్ని రేవంత్ సభకు ఎంపిక చేశామన్నారు. కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు అనంతుల శ్రీనివాస్, దుబ్బాక మున్సిపల్, మండలాధ్యక్షులు నర్మేట ఏసురెడ్డి, కొంగర రవి, ఉపాధ్యక్షులు కడ్దూరి నరేందర్ రెడ్డిలతో కలిసి చెరుకు శ్రీనివాస్ రెడ్డి సభా ఏర్పాట్లను మంగళవారం పరిశీలించారు. పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలున్నారు.

బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిక

నవతెలంగాణ-నంగునూరు



నంగునూరు మండలం వెంకటపూర్ గ్రామంలో కొందరు బీఆర్ఎస్ నాయకులు మంగళవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి దేవులపల్లి యాదగిరి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తప్పేట శంకర్ ఆధ్వర్యంలో సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పూజల హరికృష్ణ వారికీ కాంగ్రెస్ పార్టి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో నాయకులు ముస్త్యాల యాదగిరి, ఎనగందుల యాదగిరి, బాలరాజు, తిరుపతి, విక్రమ్ రెడ్డి, సతీష్ గౌడ్, రమేష్ లు పాల్గొన్నగా రేకులపల్లి నర్సింహా రెడ్డి, తాటికొండ రవీందర్ రెడ్డి, గుండబోయిన రాజు, మాధవరెడ్డి, కరుణాకర్ రెడ్డి, నక్క ఐలయ్య, రేకులపల్లి సురేందర్ రెడ్డి,నూనె అరవింద్, అనుముల తిరుపతి రెడ్డి, బొమ్మిడి మహిపాల్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, భాషమైన నరేష్, సంతోష, నర్సింహ్మా రెడ్డి, నర్సింహాలు,మానుపటి మహేష్, మానుపటి అనిల్ రేకులపల్లి మల్లారెడ్డి, నక్క లింగం తదితరులూాంగ్రెస్ పార్టీ లో చేరారు.

కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రూ.2 లక్షల రుణమాఫీ

దుబ్బాక కాంగ్రెస్ అభ్యర్థి చెరుకు శ్రీనివాస్‌రెడ్డి

నవ తెలంగాణ మిరుదొడ్డి



కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే రైతులకు రూ.రెండు లక్షల రుణమాఫీ చేస్తామని దుబ్బాక కాంగ్రెస్ అభ్యర్థి చెరుకు శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మంగళవారం అక్బర్‌పేట భూంపల్లి మండలం వీరారెడ్డిపల్లి, జంగాపల్లి, అల్మాస్పూర్, మాదన్నపేటలో ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేస్తుందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వెంకట్ గౌడ్ ,బాల గౌడ్, బాల నరస గౌడ్, అశోక్, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మత్స్యకారుల దినోత్సవం

నవతెలంగాణ మిరుదొడ్డి



ప్రపంచ మత్స్యకార దినోత్సవాన్ని మత్స్యకార సంఘం అధ్యక్షులు గూళ్ళ బాగులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మిరుదొడ్డి మండలం ధర్మారం గ్రామంలో మత్స్యకారుల దినోత్సవం పురస్కరించుకొని జెండాను ఆవిష్కరించారు. రాష్ట్ర ప్రభుత్వం చేప పిల్లలను చెరువులోకి ఉచితంగా అందజేయడంతో మత్స్య కార్మికులకు ఉపాధి కలుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో ముదిరాజ్ సంఘ సభ్యులు, మత్స్యకారులు పలువురు పాల్గొన్నారు.

దళితబంధు మోసపూరితమైన ప్రకటన

నవతెలంగాణ-బెజ్జంకి



మానకొండూర్ నియోజకవర్గంలో అత్యధికంగా దళిత సామాజిక వర్గాల ఓట్లున్నాయని గ్రహించి దళితులందరికి దళితబంధు వర్తింపజేస్తామని సీఎం కేసీఆర్ ప్రకటన చేయడం దళితులను మరోసారి మోసం చేయడమేనని కాంగ్రెస్ పార్టీ మండల నాయకుడు మానాల రవి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రవి మాట్లాడుతూ మండలంలోని చీలాపూర్‌పల్లి, నర్సింహులపల్లి గ్రామాలను మొదటి విడత దళిత బంధు పథకంలో పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసి అర్హులకు అందించకుండా ప్రజాప్రతినిధుల కుటుంబ సభ్యులకు, అనుచరులకు కట్టబెట్టిన ఘనత ఎమ్మెల్యే రసమయి బాలకిషన్‌దని అన్నారు. సీఎం కేసీఆర్ ఇచ్చిన వాగ్దానాలన్ని మోసపూరితమైనవని యువజన కాంగ్రెస్ మండలాధ్యక్షుడు మంకాల ప్రవీన్ అన్నారు.

దళిత బంధు ప్రకటనపై సంబురాలు

నవతెలంగాణ-బెజ్జంకి



ప్రజా ఆశీర్వాద సభలో మానకొండూరు నియోజకవర్గంలోని దళితులందరికి దళిత బంధు పథకం వర్తింపజేస్తామని సీఎం కేసీఆర్ ప్రకటించడంపై మండలంలోని దళిత సంఘాల నాయకులు హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి దళిత సంఘాల నాయకులు పూలమాలలు వేసి టపాసులు కాల్చి సంబురాలు జరుపుకున్నారు.

ఏరియా ఆసుపత్రిలో నీటి సమస్య తీర్చాలి

నవ తెలంగాణ -దుబ్బాక



దుబ్బాక పురపాలిక కేంద్రంలోని ప్రభుత్వ ఏరియా వంద పడకల ఆసుపత్రిలో నెలకొన్న నీటి సమస్యను వెంటనే తీర్చాలని దుబ్బాక డెవలప్మెంట్ ఫోరం అధ్యక్షుడు మాడబోయిన శ్రీకాంత్ డిమాండ్ చేశారు. ఆసుపత్రిలోని బోరు బావిలో నీటి లభ్యత తక్కువగా ఉందని, ఆసుపత్రి అవసరాలకు మరింతగా నీటి వినియోగం అవసరం ఉందని స్పష్టం చేశారు. వాటర్ సంపులో నీరు నింపడానికి సిబ్బంది తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. మరో బోరు వేస్తే ఆ సమస్య తీరుతుందన్నారు. ఉన్నతాధికారులు స్పందించి ఆసుపత్రిలో నెలకొన్న నీటి సమస్యను తీర్చేలా వెంటనే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

శబరిమలై స్వాములకు ఆర్టీసీ శుభవార్త

నవ తెలంగాణ సిద్దిపేట-అర్బన్ + సిద్దిపేట పరిసర ప్రాంతాల నుంచి శబరిమలై వెళ్లే అయ్యప్ప స్వాములకు సిద్దిపేట డిపో నుంచి ప్రత్యేక అధునాతన, సౌకర్యవంతమైన సూపర్ లగ్జరీ, డీలక్స్ బస్సులను అద్దె ప్రాతిపదికన అతి తక్కువ ఛార్జీలతో అందిస్తున్నామని డిపో మేనేజర్ సుఖేందర్‌రెడ్డి తెలిపారు. ఇందులో ఇద్దరు మణికంఠ స్వాములకు, ఇద్దరు వంటవారికి, స్వాముల లగేజ్ అవసరాల నిమిత్తం ఉండే ఒక మనిషికి సీట్లు లేకుండా ప్రయాణం ఉచితంగా అనుమతించామన్నారు. మార్గ మధ్యమంలో అన్ని తీర్థ స్థలాలు దర్శించుకునే సౌకర్యం ఉన్నట్లు తెలిపారు.

కొనుగోలు కేంద్రాలను సందర్శించిన డీఆర్డీవో



నవతెలంగాణ- సిద్ధిపేటరూరల్

మండల పరిధిలోని చింతమడక, తోర్నాల గ్రామాల ఐకేపీ వడ్ల ధాన్యం కొనుగోలు కేంద్రాలను డీఆర్డీవో జయదేవ్ మంగళవారం సందర్శించారు. అనంతరం మాట్లాడుతూ ధాన్యాన్ని ఎప్పటికప్పుడు కేటాయించిన రైస్ మిల్లుకు తరలించాలన్నారు. ధాన్యాన్ని తరలించిన వెంటనే రికార్డు ఆన్లైన్లో నమోదు చేయాలన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూసుకోవాలన్నారు. అనంతరం రికార్డులను తనిఖీ చేశారు. ఐకేపీ ఏపీఎం విజయనిర్మల, సీసీ హనుమంత్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి మమత తదితరులు ఉన్నారు.

విద్యుత్‌షాక్‌తో రైతు మృతి



నవ తెలంగాణ మిరుదొడ్డి

విద్యుత్‌షాక్‌తో రైతు మృతి చెందిన సంఘటన అక్బర్‌పేట భూంపల్లి మండలం భూంపల్లి గ్రామంలో మంగళవారం చోటు చేసుకుంది. స్థానికులు, పోలీసుల కథనం ప్రకారం... ఆ గ్రామానికి చెందిన బక్కి రాములు తన వ్యవసాయ పొలం వద్దకు వెళ్లి వస్తున్నారు. ఈ క్రమంలో పొలంలో తెగిపడి ఉన్న విద్యుత్ వైరు కాలుకు తగిలి అక్కడికక్కడే మృతి చెందారు. మృతుడికి భార్య ఇద్దరు కూతుళ్లు, ఒక కుమారుడు ఉన్నారు. మృతుడి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

కూటిగల్లు ఎంపీపీ ఇంటింటి ప్రచారం



నవతెలంగాణ-మద్దూరు

దూల్మిట్ట మండలంలోని కూటిగల్ గ్రామంలో ఎంపీపీ బద్దిపడగా కృష్ణారెడ్డి మంగళవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ చేస్తున్న సంక్షేమ పథకాలను, బీఆర్ఎస్ మేనిఫెస్టోను జనగామ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి గెలుపు కోసం ప్రజలకు వివరించినట్లు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ దోమ బాలామణి బాలకృష్ణ, గ్రామ శాఖ అధ్యక్షుడు శ్రీరాముల సత్తయ్య, ఉపసర్పంచ్ రేణుక రవి, పిఎసిఎస్ డైరెక్టర్ దాచారం శోభ కనకయ్య, బిఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు వలబోజు నారాయణ, మాజీ సర్పంచ్ నల్ల నిర్మల మహేందర్, వార్డు సభ్యులు సిరిగిరి భాగ్య కనకయ్య పాల్గొన్నారు

ప్రలోభాలపై ప్రత్యేక నిఘా ఉంచాలి



నవతెలంగాణ-బెజ్జంకి

ఎన్నికల ప్రవర్తన నియామవళిని ఉల్లంఘించి ఓటర్లను ప్రలోభాలకు గురిచేస్తే కేసులు నమోదు చేయాలని, ప్రలోభాలకు గురిచేసే ఉచిత పంపిణీలు, నగదు, మద్యం వంటి వాటిపై ప్రత్యేక నిఘా చూపాలని సీపీ శ్వేత పోలీస్ సిబ్బందికి సూచించారు. మంగళవారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌ను ఏసీపీ సురేందర్ రెడ్డి, సీఐ చేరాలతో కలిసి సీపీ శ్వేత ఆకస్మికంగా సందర్శించారు. మండలంలో సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ఆరా తీసి ప్రజలు స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకునేలా సంబంధిత ఎన్నికల అధికారులను సమన్వయం చేసుకుంటూ పోలీసులు విధులు నిర్వర్తించాలని సూచించారు. ఎన్నికల ప్రవర్తన నియామళిని పటిష్టంగా అమలు చేయాలని తెలిపారు.

తాటిచెట్టు పైనుంచి పడ్డ గీత కార్మికుడికి గాయాలు



నవ తెలంగాణ కొండపాక

తాడిచెట్టు పైనుంచి పడ్డ గీత కార్మికుడికి గాయాలైన సంఘటన మండల పరిధిలోని జప్తి నాచారం గ్రామంలో చోటు చేసుకుంది. ఆ గ్రామానికి చెందిన చింతల జయనందం(50) తాడిచెట్టు ఎక్కి కల్లు గీస్తుండగా ఆకస్మికంగా జారీ కింద పడ్డాడు. దీంతో అతని నడుముకు తీవ్ర గాయాలై కుడి చేయి విరిగిపోయింది. సమాచారం అందుకున్న 108 సిబ్బంది మెడికల్ టెక్నీషియన్ మహేందర్, పైలట్ రమేష్ సంఘటనా ప్రాంతానికి వెళ్లి బాధితుడిని సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

ఇంజినీరింగ్ కళాశాలలో అవగాహన సదస్సు



నవతెలంగాణ-సిద్దిపేట అర్బన్

సిద్దిపేట అర్బన్ మండలం పొన్నాల సమీపంలోని ఇందూర్ ఇంజినీరింగ్ కళాశాలలో మంగళవారం రీసెంట్ ట్రెండ్స్ ఇన్ సిగ్నల్ అండ్ ఇమేజ్ ప్రాసెసింగ్ యూజింగ్ మ్యాట్ ల్యాబ్ అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ వీపీ రాజు తెలిపారు. డిజిటల్ ఇమేజ్ ప్రాసెసింగ్ టెక్నిక్, సిగ్నల్ అంశాలపై అవగాహన నిర్వహించామన్నారు. కార్యక్రమంలో డాక్టర్ వెంకట్ రమణ, డాక్టర్ మల్లేశం, పరుశరాములు, శ్రీనివాస్ ,రేణుక, రఘు పాల్గొన్నారు.

తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్‌కి ఒక్క అవకాశం ఇవ్వండి

నవతెలంగాణ-సిద్దిపేట

ఇచ్చిన మాటకు కట్టుబడి తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చి కలసాకారం చేసిన కాంగ్రెస్‌కు ఈ ఎన్నికల్లో ఒక అవకాశం ఇవ్వాలని సిద్దిపేట కాంగ్రెస్ అభ్యర్థి పూజల హరికృష్ణ కోరారు. సిద్దిపేటలో మంగళవారం కార్యకర్తలతో కలిసి హరికృష్ణ గడపగడపకు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఎన్నో సంస్కరణలకు రూపకల్పన చేశారన్నారు. కాంగ్రెస్ హయాంలోనే దేశ అభివృద్ధి జరిగిందన్నారు. నరేంద్ర మోడీ ఆదాని, అంబానీలకు దోచిపెడుతూ పబ్బం గడుపుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో గంప మహేందర్, నాయిని నరసింహారెడ్డి, హర్షద్, వహాబ్, అజ్మత్, మున్నా, ఇమ్రాన్, అలీ పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరికలు



నవతెలంగాణ-గజ్వేల్

జగదేవ్పూర్ మండలంలోని జంగారెడ్డిపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు చెరుకు అశోక్‌తో పాటు కాంగ్రెస్ సీనియర్ నాయకులు తెలంగాణ రాష్ట్ర ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి సమక్షంలో మంగళవారం బీఆర్ఎస్‌లో చేరారు. వారికి గులాబీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధి కేవలం కేసీఆర్‌తో మాత్రమే సాధ్యమన్నారు. బీజేపీ మేనిఫెస్టోను ప్రజలు ఎవరు నమ్మేవేస్థితిలో లేరన్నారు. కాంగ్రెస్, బీజేపీ వస్తే ప్రజలకు కరెంటు, సాగు, తాగునీరు కష్టాలు తప్పన్నారు. వెంట మండల పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ తదితరులున్నారు.

యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా బాగు శ్రీకాంత్



నవతెలంగాణ-నంగునూరు

మండల కేంద్రంలోని యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా కొండంరాజ్‌పల్లి గ్రామానికి చెందిన బాగు శ్రీకాంత్ యాదవ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మంగళవారం టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి దేవులపల్లి యాదగిరి, యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి పూజల గోపి కృష్ణ, యువజన కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షులు ఎండీ వహాబ్ చేతుల మీదుగా నియామకపు పత్రాన్ని మంగళవారం శ్రీకాంత్‌కు అందజేశారు. బాగుశ్రీకాంత్ యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. మండల కాంగ్రెస్ అధ్యక్షులు తప్పెట శంకర్, ఎంపీటీసీ ఎంగందుల నితిన్ కుమార్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అచ్చిన సత్తయ్య, కాంగ్రెస్ నాయకులు ఎనగందుల యాదగిరి, చెలికాని యాదగిరి, గాండ్ల రమేష్, రంగు అశోక్ గౌడ్, సాదుల పవన్, దాసరి కిషన్, అనరాజు నాగరాజు, దేవులపల్లి రాజు, జాప తిరుపతి, విక్రమ్‌రెడ్డి, దేవులపల్లి చింటూ, గౌరబోయిన రాజు, దేవులపల్లి శ్రీకాంత్, శ్రీశైలం పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి పరామర్శ



నవతెలంగాణ-మర్కుక్

మండలంలోని చేబర్తి గ్రామానికి చెందిన కొంతం నర్సయ్య(82) సోమవారం మృతి చెందారు. మంగళవారం మర్కుక్ జెడ్పీటీసీ యెంబరి మంగమ్మ రాంచంద్రం యాదవ్, వైస్ ఎంపీపీ మంద బాల్ రెడ్డి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.10 వేల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఎర్రబాగు అశోక్, ఉపసర్పంచ్ గుర్రాల స్వామి, వంటి మామిడి మార్కెట్ కమిటీ డైరెక్టర్ బబ్బూరి రాందాస్ గౌడ్, రైతు బంధు సమితి గ్రామ కోఆర్డినేటర్ జాలని బాలనర్సయ్య, అత్మ కమిటి డైరెక్టర్ బబ్బూరి రాములు గౌడ్, నాయకులు గ్యారా మల్లేశం, గుర్రాల సురేష్, జయరాం, గణేష్ తదితరులున్నారు.

కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం



నవతెలంగాణ-దుబ్బాక

కాంగ్రెస్ దుబ్బాక ఎమ్మెల్యే అభ్యర్థి చెరుకు శ్రీనివాస్ రెడ్డికి మద్దతుగా మంగళవారం దుబ్బాక పురపాలిక పరిధిలోని చేర్వాపూర్ 6వ వార్డులో కాంగ్రెస్ దుబ్బాక మున్సిపల్ జనరల్ సెక్రెటరీ మంద శ్రీనివాస్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారెంటీల మేనిఫెస్టోను ప్రజలకు వివరిస్తూ చెరుకు శ్రీనివాస్ రెడ్డికి ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. పలువురు కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

బీఆర్ఎస్ నాయకులను ఎలా అనుమతిస్తారు?



నవతెలంగాణ-సిద్దిపేట

వృద్ధులు, ఎన్నికల్లో విధులు నిర్వహిస్తున్న అధికారుల కోసం ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ ఓట్లు వేసేందుకు బీఆర్ఎస్ నాయకులను ఎలా అనుమతి ఇచ్చారంటూ కాంగ్రెస్ సిద్దిపేట పట్టణ అధ్యక్షుడు అత్తుఇమామ్ ప్రశ్నించారు. మంగళవారం సిద్దిపేటలో ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో బీఆర్ఎస్ సర్పంచులు, నాయకులు ఇంటి దగ్గరుండి ఓట్లు ఎలా వేస్తారన్నారు. సిద్దిపేటలో అధికారులు ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని, ఈ పద్ధతి మానుకోవాలని అన్నారు. సిద్దిపేటలో ప్రజాస్వామ్యాన్ని ఖూనీచేసేలా బీఆర్ఎస్ నాయకులు వ్యవహరిస్తున్నారన్నారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందనే విషయాన్ని అధికారులు గమనించాలన్నారు. పోస్టల్ బ్యాలెట్‌లో ఓట్లు వేసేందుకు స్థానిక బీఆర్ఎస్ నాయకులు వస్తే కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అడ్డుకోవాలన్నారు. కార్యక్రమంలో జిల్లా మైనార్టీ అధ్యక్షులు మజార్ మల్లిక్, పట్టణ యువజన అధ్యక్షులు ఖయాజుద్దీన్, అయూబ్ పాల్గొన్నారు.

ఇందిరమ్మ రాజ్యమే గెలుస్తుంది



నవతెలంగాణ -సిద్దిపేటరూరల్

తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యమే గెలుస్తుందని కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి పూజల హరికృష్ణ అన్నారు. మంగళవారం సిద్దిపేటరూరల్ మండల పరిధిలోని తోర్నాల, ఇర్కోడు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ప్రచారం నిర్వహించారు. ప్రతి ఒక్కరూ చెయ్యి గుర్తుకు ఓటేసి అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కిసాన్ సెల్ రాష్ట్ర కో కన్వీనర్ నరసింహారెడ్డి, మైనారిటీ జిల్లా అధ్యక్షులు కరీముద్దీన్, ఇర్కోడ్ గ్రామ శాఖ అధ్యక్షులు మల్లారెడ్డి, నాయకులు గుర్రం అంజిరెడ్డి, మహేందర్ రెడ్డి, బింగి యాదగిరి , మహిపాల్ రెడ్డి పాల్గొన్నారు.

బైండోవర్ నిబంధనలు ఉల్లంఘించిన వ్యక్తికి జరిమానా

నవ తెలంగాణ-మద్దూరు

మద్దూరు మండలం నర్సాయపల్లి గ్రామానికి చెందిన బద్దిపడగ కృష్ణారెడ్డి బైండోవర్ నిబంధనలు ఉల్లంఘించినందుకు మద్దూరు తహసీల్దార్ అనంతరెడ్డి అతనికి రూ.50 వేల జరిమానా విధించినట్లు మద్దూరు ఎస్సై షేక్ యూనుస్ అహ్మద్ అలీ మంగళవారం తెలిపారు. 2003 ఏప్రిల్ 24న బద్దిపడగ కృష్ణారెడ్డిపై ఉన్న కేసులపై అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో తహసీల్దార్ ముందు బైండోవర్ చేసినట్లు తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించినందుకు తహసీల్దార్ ముందు హాజరు పర్చడంతో అతనికి రూ.50 వేల జరిమానా విధించినట్లు తెలిపారు.